News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

CK చంద్రకాంత్ NEWS
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 02 | సంచిక :164 | ఖమ్మం | గురువారం, ఆగస్టు 1, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

పెట్టుబడుల సాధనకు...

కొత్త విధానం

రాష్ట్రంలో మరో 4 ఇండస్ట్రియల్ క్లస్టర్లు

రాబోయే 100 రోజుల్లో ఐదు పాలసీలు

ఏడాదిలో రూ.లక్ష కోట్ల ప్రాజెక్టుల పూర్తికి కృషి

పరిశ్రమల శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు



సీకే న్యూస్ హైదరాబాద్ : రాష్ట్రంలోకి పెట్టుబడుల్ని ఆకర్షించేందుకు కొత్త పారిశ్రామిక విధానాన్ని రూపొందిస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. ఇందుకోసం పలు రాష్ట్రాల్లో అమలవుతున్న విధానాల్ని పరిశీలించి.. పెట్టుబడుల సాధనే లక్ష్యంగా అత్యుత్తమ పాలసీని తెస్తామన్నారు. గత పదేళ్లలో వివిధ సంస్థలతో కుదుర్చుకున్న అవగాహన ఒప్పందాల్లో(ఎంవోయూ) ఎన్ని వాస్తవ రూపం దాల్చాయి? మిగతా వాటి పరిస్థితి ఏమిటి? అనే అంశాలను పరిశ్రమల శాఖ అధికారులతో సీఎం సచివాలయంలో బుధవారం సమీక్షించారు. 'వైకాపా ప్రభుత్వ విధానాల వల్ల పారిశ్రామిక వేత్తలు రాష్ట్రానికి రావాలంటే భయపడ్డారు. రాజకీయంగా వేధించడంతో చాలా సంస్థలు పెట్టుబడుల ఒప్పందాల్ని రద్దు చేసుకున్నాయి. కొత్తవి రాలేదు. పారిశ్రామిక వేత్తల్లో మళ్లీ నమ్మకం కలిగించాల్సిన అవసరం ఉంది' అని చంద్రబాబు అన్నారు. గత దశాబ్దకాలంలో రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడులు ఎన్ని? కుదిరిన ఒప్పందాల ప్రస్తుత పరిస్థితి ఏమిటి? వివిధ పరిశ్రమలకు కేటాయించిన భూముల పరిస్థితి? తదితరాలపై అధికారుల నుంచి వివరాలను తెలుసుకున్నారు. రాబోయే ఐదేళ్లలో పారిశ్రామిక విధానం ఎలా ఉండాలనే దానిపై వారికి స్పష్టత ఇచ్చారు. రాష్ట్రంలో కొత్తగా కుప్పం, మూలపేట, చిలమత్తూరు(లేపాక్షి సెజ్), దొనకొండ దగ్గర నాలుగు పారిశ్రామిక క్లస్టర్ల అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. వాటిలో ఎలక్ట్రానిక్స్, ఫార్మా, ఫుడ్ ప్రాసెసింగ్, హార్డ్‌వేర్ యూనిట్ల ఏర్పాటుకు ప్రాధాన్యం ఇస్తామని సీఎం చెప్పారు.

అనువైన వాతావరణం

'రాబోయే 100 రోజుల్లో ఐదు కొత్త పాలసీలు తీసుకొస్తాం. కొత్త ఇండస్ట్రియల్ పాలసీ, ఎంఎస్‌ఎంఈ, ఫుడ్ ప్రాసెసింగ్, ఐటీ అండ్ క్లౌడ్, టెక్స్‌టైల్ పాలసీల్ని రూపొందిస్తున్నాం. దేశంలోనే అత్యుత్తమ పారిశ్రామిక విధానాలు.. పెట్టుబడుల్ని ఆకర్షించేలా వీటిని తీసుకొస్తాం.

పెట్టుబడులకు

వివరాలు 2లో..

చర్చ..రచ్చ..!

పార్టీ ఫిరాయింపులపై చర్చ.. అధికార, ప్రతిపక్ష సభ్యుల వాగ్వాదం.. సభలో గందరగోళం

- పార్టీ ఫిరాయింపులపై అసెంబ్లీలో డిస్కషన్
- సబిత తనను మోసం చేశారన్న సీఎం రేవంత్
- మంత్రి పదవికోసం పార్టీ మారారన్న ముఖ్యమంత్రి
- తనను ఎందుకు టార్గెట్ చేస్తున్నారన్న సబిత
- సబితకు క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ పట్టు
- చప్పట్లు కొడుతూ వెల్ లోకి గులాబీ ఎమ్మెల్యేలు
- రూల్స్ బ్రేక్ చేశారని మంత్రి సీతక్క అభ్యంతరం
- ఆందోళన మధ్య శాసన సభ రేపటికి వాయిదా
- అసెంబ్లీ బయట బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఆందోళన

సీకే న్యూస్ హైదరాబాద్ : అసెంబ్లీలో చర్చ కాస్తా రచ్చగా మారింది. అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య వాగ్వాదానికి దారి తీసింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వెల్ లోకి దూసుకువెళ్లడంతో గందరగోళం నెలకొంది. దీంతో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సభను రేపటికి వాయిదా వేశారు. పార్టీ ఫిరాయింపులపై చర్చ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి తనను మోసం చేశారని, పార్టీలో చేరాలని కాంగ్రెస్ లోకి ఆహ్వానించి ఆమె బీఆర్ఎస్ లో చేరి మంత్రిపదవి పొందారని అన్నారు. సబితను అక్కగా భావించే తాను కాంగ్రెస్ లో చేరినట్లు చెప్పారు. తనను మోసం చేశారు కాబట్టే.. సబితను నమ్మొద్దని కేటీఆర్‌కు చెబుతున్నానని సీఎం అన్నారు. సీఎం చేసిన కామెంట్లు సభలో దుమారం రేపాయి. సీఎం వ్యాఖ్యలపై సబిత మాట్లాడుతూ.. సీఎం ఏ పార్టీ నుంచి ఏ పార్టీలోకి వచ్చారనేది తెలుసుకోవాలన్నారు. కేసీఆర్ ఇంటి మీద వాలిన

వివరాలు 2లో..

ఇది మొత్తం తెలంగాణ ఆడబిడ్డలకు జరిగిన అవమానమే

- మహిళా శాసనసభ్యులపై అకారణంగా నోరు పారేసుకున్నారని ఆగ్రహం
- అక్కలను నమ్ముకుంటే బతుకు బస్టాండ్ అవుతుందన్నారని విమర్శ
- నీలా పార్టీలు మారి మావాళ్లు పదవులు తెచ్చుకోలేదన్న కేటీఆర్

వివరాలు 2లో..

గనుల్ని విచ్చలవిడిగా

దోచుకున్నారు

- వైకాపా ప్రభుత్వ అక్రమాలపై ఎలాంటి విచారణ అవసరమో సూచించండి
- ఇసుక, క్వార్ట్జ్, సిలికాశాండ్, సీనరేజ్‌లను లోతుగా పరిశీలించండి
- గనులశాఖపై సమీక్షలో సీఎం చంద్రబాబు

సీకే న్యూస్ హైదరాబాద్ : వైకాపా ప్రభుత్వ హయాంలో గనులను విచ్చలవిడిగా దోచేశారని, ఈ అరాచకంపై ఎటువంటి విచారణ అవసరమో ప్రతిపాదిస్తే... పరిశీలించి తగిన ఆదేశాలిస్తామని సీఎం చంద్రబాబు చెప్పారు. గత ఐదేళ్లలో జరిగిన మైనింగ్ అక్రమాలపై మరింత లోతుగా అధ్యయనం చేయాలని సూచించారు.

వివరాలు 2లో..

నాలుగో నగరంగా ముచ్చర్ల

నాలుగు వేల ఎకరాల్లో నిర్మిస్తాం

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

సీకే న్యూస్ హైదరాబాద్ : "రాజధానిలో మరో నూతన నగరం నిర్మిస్తాం. రంగారెడ్డి జిల్లా ముచ్చర్లలో నాలుగు వేల ఎకరాల్లో నగరం రూపుదాలుస్తుంది. ప్రస్తుతం హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్.. ఇలా మూడు నగరాలు ఉన్నాయి. ముచ్చర్ల నాలుగో నగరం అవుతుంది. అక్కడ ఆరోగ్య, క్రీడా హబ్‌లు ఏర్పాటు చేస్తాం. ఆ నగరానికి మెట్రోతో అనుసంధానం చేస్తాం. రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి

వివరాలు 2లో..

బీమా పథకాలపై జీఎస్టీ తొలగించండి..

నిర్మలా సీతారామన్‌కు నితిన్ గడ్కరీ లేఖ

- లైఫ్, హెల్త్ ఇన్సురెన్స్ ప్రీమియంలపై జీఎస్టీని తొలగించాలని సూచన
- ఎల్ఐసీ ఉద్యోగుల సంఘం అభ్యర్థన మేరకు ఈ లేఖ రాసినట్లు వెల్లడి
- వీటిపై 18 శాతం జీఎస్టీని విధిస్తున్న కేంద్రం

వివరాలు 2లో..

సాగునీటికి పెద్దవాటా

వివరాలు 2లో..

రూ. 1,29,972 కోట్లతో ఓటాన్ ఎకౌంట్ బడ్జెట్

జలవనరుల శాఖకు రూ. 13,308 కోట్లు

సంక్షేమానికి రూ. 15,140 కోట్లు

ఆర్డినెన్సు జారీ 4 నెలల ఖర్చులకు అనుమతి

నా భర్త ఎక్కడున్నాడు? కన్నీటితో ఓ ఇల్లాలి ప్రశ్న.. నా భార్య ఏమైందో! ఓ భర్త ఆవేదన.. మా పిల్లలు ఎవరికైనా కన్పించారా? కన్నవాళ్ల ఆక్రోశంభారీ వర్షాలు, వరదలతో అతలాకుతలమైన కేరళ రాష్ట్రం వయనాడ్ జిల్లాలోని మండక్కై జంక్షన్, చూరాల్‌మల ప్రాంతాల్లో ఇలాంటి ఆక్రందనలే వినిపిస్తున్నాయి.

మృత్యు దిబ్బలైన ఊళ్లు

సీకే న్యూస్ హైదరాబాద్ : కేరళ జల ప్రళయం అంతులేని విషాదాన్ని మిగిల్చింది. భారీ వర్షాలకు కొండ చరియలు విరిగిపడి ఊళ్లపై పడిన ఘటనలో మృతుల సంఖ్య 167కు చేరింది. ఇంకా 191 మంది ఆచూకీ దొరకడం లేదు. 219 మందికి గాయాలయ్యాయి. చనిపోయిన వారిలో 22 మంది పిల్లలున్నారు. నేలకూలిన భవనాలు, బురద నిండిన వీధులు, నిట్టనిలువునా చీలిపోయిన ప్రాంతాలు, భారీ రాళ్లతో

వివరాలు 2లో..

- మా వాళ్లు ఏమయ్యారు? నా భర్త ఎక్కడున్నాడు? కన్నీటితో ఓ ఇల్లాలి ప్రశ్న..
- నా భార్య ఏమైందో! ఓ భర్త ఆవేదన..
- మా పిల్లలు ఎవరికైనా కన్పించారా? కన్నవాళ్ల ఆక్రోశం
- భారీ వర్షాలు, వరదలతో అతలాకుతలమైన కేరళ రాష్ట్రం వయనాడ్ జిల్లాలోని మండక్కై జంక్షన్, చూరాల్‌మల ప్రాంతాల్లో ఇలాంటి ఆక్రందనలే వినిపిస్తున్నాయి.
- ఎటు పరికించినా నేలకూలిన భవనాలు, బురద నిండిన వీధులు, భారీ బండరాళ్లు, వాటికింద నలిగిన జీవితాలే కన్పిస్తున్నాయి.
- మొత్తంగా ఆయా గ్రామాలు మృత్యు దిబ్బలుగా మారిపోయాయి. ఈ ఘోర ఘటనలో మృతుల సంఖ్య 167కి చేరగా..ఇంకా 191 మంది ఆచూకీ దొరకడం లేదు./0258

పెట్టుబడుల సాధనకు... కొత్త విధానం

- మొదటి పేజి తరువాయి

అనువైన వాతావరణాన్ని కల్పిస్తాం. 15 రోజుల్లో పారిశ్రామిక డ్రాఫ్టు పాలసీ తయారవుతుంది. దానిపై భాగస్వామ్య పక్షాల అభిప్రాయాలను తీసుకుని తుది విధానాన్ని రూపొందిస్తాం' అని వివరించారు. గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ ఎనర్జీ హబ్‌గా రాష్ట్రాన్ని తీర్చిదిద్దే లక్ష్యంగా విధానాలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో చంద్రబాబు ఇంకా ఏమన్నారంటే...

గత ఐదేళ్లలో జరిగింది విధ్వంసమే

మా ప్రభుత్వ హయాంలో 2014-19 మధ్య రూ.16 లక్షల కోట్ల విలువైన పెట్టుబడి ఒప్పందాల్ని కుదుర్చుకున్నాం. వైకాపా సర్కారు వ్యవహరించిన తీరుతో పారిశ్రామికవేత్తలు ఆ ఒప్పందాల్ని రద్దు చేసుకున్నారు. పెట్టుబడుల ప్రతిపాదనలను ఉపసంహరించుకున్న పారిశ్రామికవేత్తలతో మళ్లీ సంప్రదింపులు జరుపుతాం. నేనే నేరుగా వారితో మాట్లాడతా.

కృష్ణా జిల్లా మల్లవల్లి పారిశ్రామిక వాడలో భూముల రేట్లు తగ్గించి.. పెట్టుబడులకు ఊతమిస్తాం. మా ప్రభుత్వ(2014-19) హయాంలో ఎకరా రూ.16 లక్షల చొప్పున పారిశ్రామికవేత్తలకు కేటాయించాం. గత ప్రభుత్వం ఎకరాకు రూ.90 లక్షల మేర ధరల్ని పెంచింది. ఆ పారిశ్రామిక పార్కును వివాదాల్లోకి నెట్టింది.

2014-19లో 66 శాతం మొత్తాన్ని ప్రోత్సాహకాల కింద చెల్లించాం. వైకాపా ప్రభుత్వంలో 34 శాతమే ఇచ్చారు. పరిశ్రమలకు రూ.10 వేల కోట్ల ప్రోత్సాహకాలు చెల్లించాల్సి ఉంది. ఎలా చెల్లించాలనే దానిపై పరిశీలన చేస్తాం.

2014-19 మధ్య 64 ఇండస్ట్రియల్ పార్కులను ఏర్పాటు చేసి.. పారిశ్రామిక అవసరాల కోసం 14,125 ఎకరాలను అందుబాటులోకి తెచ్చాం. వైకాపా ప్రభుత్వం 31 పార్కుల్నే అభివృద్ధి చేసింది. పారిశ్రామిక అవసరాల కోసం సేకరించిన 1,382 ఎకరాలను ఇళ్ల పట్టాల కోసం గత ప్రభుత్వం వినియోగించింది.

ప్రారంభించిన వాటిని పరుగులు పెట్టిస్తాం

అవగాహన ఒప్పందాలకు అనుగుణంగా ఇప్పటికే నిర్మాణ పనులు ప్రారంభించిన ప్రాజెక్టులను వేగవంతం చేస్తాం. తద్వారా ఏడాదిలో రూ.లక్ష కోట్ల పెట్టుబడులకు సంబంధించిన ప్రాజెక్టులు పూర్తి చేయాలన్నది లక్ష్యం. వాటి ద్వారా 1.36 లక్షల మందికి ఉపాధి కల్పిస్తాం.

నక్కపల్లిలో రూ.11,542 కోట్ల పెట్టుబడులతో ఏర్పాటు చేయనున్న బల్క్‌డ్రగ్ పార్కు, ఎన్‌టీపీసీ రూ.60 వేల కోట్లతో ప్రతిపాదించిన గ్రీన్ హైడ్రోజన్ హబ్, రూ.75 వేల కోట్ల పెట్టుబడులతో ఏర్పాటు కానున్న బీపీసీఎల్ ప్రాజెక్టు ప్రతిపాదనలపై ప్రత్యేక దృష్టి పెడతాం.

గనుల్ని విచ్చలవిడిగా దోచుకున్నారు

- మొదటి పేజి తరువాయి

వైకాపా నేతల బెదిరింపుల వల్ల లీజులు వదులుకున్నవారు, లీజుల్ని ఆ పార్టీ నాయకులకు బదలాయించిన వారు, భారీ జరిమానాలకు గురై ఇబ్బందులు పడినవారు ఇంకా ఎందరో ఉంటారని, ఆ వివరాలన్నీ సేకరించాలని ఆదేశించారు. సచివాలయంలో బుధవారం మంత్రి కొల్లు రవీంద్రతో కలిసి గనులశాఖపై సీఎం సమీక్షించారు. ఇసుక తవ్వకాల్లో భారీ దోపిడీ, ప్రైవేటు గుత్తేదారుల సీనరేజ్ వసూళ్లలో ఉల్లంఘనలు, ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని సిలికాశాండ్, క్వార్ట్జ్‌లను వైకాపా నేతలు అక్రమంగా తవ్వి, తరలించడంపై దృష్టిపెట్టాలని ఆదేశించారు. ఖనిజాల అక్రమ తవ్వకాలపై వేర్వేరుగా ఎటువంటి విచారణలు అవసరమో సూచించాలని, ఎలాంటి విచారణ అయినా జరిపిస్తామని సీఎం స్పష్టంచేశారు.

గ్రామ సచివాలయాల్లో ఇసుక బుకింగ్

'ఉచిత ఇసుక విధానానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. తవ్వకాల ఖర్చు, సీనరేజ్, రవాణా ఛార్జీలు చెల్లించి ఎవరైనా తీసుకెళ్లవచ్చు. గతంలోనే రీచ్‌లో ఇసుక తవ్వి, స్టాక్‌పాయింట్‌కు తెచ్చినందున కొన్నిచోట్ల ధర ఎక్కువగా ఉంది. రీచ్‌ల్లో తవ్వకాలు మొదలైతే, ఇసుక అవసరమైన వారు నేరుగా అక్కడ నుంచే తీసుకెళ్తారు. అప్పుడు భారం ఉండదు. గ్రామ సచివాలయాలు, పంచాయతీ కార్యాలయాల్లో ఇసుకను ఆన్‌లైన్ ద్వారా బుక్ చేసుకునేలా వీలు కల్పించాలి. ఇసుక తవ్వకాలపై సుప్రీంకోర్టులో విచారణ జరుగుతున్నందున.. న్యాయస్థానం ఎటువంటి సూచనలు చేస్తుందో ఆ ప్రకారం నడుచుకోవాలి' అని చంద్రబాబు ఆదేశించారు. పట్టా భూముల్లో సీనరేజ్ చెల్లించి, ఇసుక తవ్వి, విక్రయించుకునేందుకు అవకాశం కల్పిద్దామని అధికారులు సూచించగా సీఎం ఆమోదం తెలిపారు. ప్రస్తుతం రోజుకు 45 వేల టన్నుల ఇసుక విక్రయాలు సాగుతున్నాయని అధికారులు వివరించారు.

తెరవెనుక దందాలపై దృష్టిపెట్టండి

ఉమ్మడి నెల్లూరు జిల్లాలో సిలికాశాండ్, క్వార్ట్జ్‌లో పెద్దఎత్తున అక్రమాలు చోటుచేసుకున్నాయని, తెరవెనుక ఎవరి పాత్ర ఉందో వెలికి తీయాలని సీఎం ఆదేశించారు.

కొన్ని పరిశ్రమలకు సిలికాశాండ్ అవసరం ఉందని, అసలైన లీజుదారులు, మినరల్ డీలర్ లైసెన్సుదారుల ద్వారా ఖనిజం సరఫరా అయ్యేలా చూడాలన్నారు.

నెల్లూరు జిల్లాలో లభించే క్వార్ట్జ్.. సోలార్ ప్యానెళ్ల తయారీకి ఉపయోగపడుతుందేమో అధ్యయనం చేయాలన్నారు.

ప్రస్తుతం ఏడు జిల్లాల్లో సీనరేజ్ వసూలు చేస్తున్న ప్రైవేటు సంస్థలు.. బకాయిలన్నీ చెల్లించి, నిబంధనలన్నీ పాటిస్తూ, ఆన్‌లైన్ వేబిల్లుల్ని జారీచేస్తూ ఏడాది పాటు కొనసాగించే అంశాన్ని పరిశీలించాలని ఆదేశించారు.

అంతర్జాతీయ బిడ్డింగ్స్‌లో పాల్గొనే స్థాయికి...

ఏపీ ఖనిజాభివృద్ధి సంస్థ(ఏపీఎండీసీ)ను బలోపేతం చేయడం లక్ష్యమని, ఇందుకోసం గతంలో ఎంతో కృషి సాగించాలని చంద్రబాబు తెలిపారు. మళ్లీ సంస్థకు పూర్వవైభవం తెచ్చేలా అధికారులు పనిచేయాలని ఆదేశించారు. అంతర్జాతీయ బిడ్డింగ్స్‌లోనూ పాల్గొనే స్థాయికి ఈ సంస్థ చేరాలని ఆకాంక్షించారు.

ప్రభుత్వానికి రూ.9,750 కోట్ల నష్టం

వైకాపా హయాంలో మైనింగ్‌లోని అస్తవ్యస్త విధానాలు, అక్రమాల వల్ల ప్రభుత్వం రూ.9,750 కోట్లు నష్టపోయిందని సీఎంకు అధికారులు తెలిపారు. మైనింగ్‌శాఖ ఆదాయంలో 2014-19 మధ్య 24 శాతం వృద్ధి సాధించగా, 2019-24 మధ్య ఏడు శాతమే వృద్ధి ఉందని వివరించారు.

నాలుగో నగరంగా ముచ్చర్ల

- మొదటి పేజి తరువాయి

సాధించేందుకు వ్యవసాయం నుంచి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వరకు పలు రంగాలపై నూతన విధానాలు రూపొందిస్తాం" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. అసెంబ్లీలో బుధవారం ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. "ముచ్చర్లలో ఏర్పాటు చేసే నగరంలో వైద్యసేవల నుంచి ఉపాధి వరకు లభించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తాం. క్రికెట్ స్టేడియం నుంచి గోల్ఫ్ కోర్స్ వరకు ఏర్పాటు చేస్తాం. అంతర్జాతీయస్థాయి క్రికెట్ స్టేడియం నిర్మాణంపై ఇప్పటికే బీసీసీఐతో మాట్లాడాను. ఒకప్పుడు హైదరాబాద్ నగరంలో ఆసి యా క్రీడలు నిర్వహించేందుకు పెద్దఎత్తున మౌలిక సదుపా యాలు కల్పించారు. అవి నిరుపయోగంగా మారాయి. యువత మత్తుమందులకు బానిసగా మారుతోంది. వారిని క్రీడలపై దృష్టి మళ్లించేందుకు క్రీడా హబ్ ఏర్పాటు చేస్తాం. 140 కోట్ల మంది జనాభా ఉన్న దేశంలో ఒలింపిక్స్‌లో కాంస్య పతకం వస్తే కోట్ల మంది ఆనందపడే పరిస్థితి ఉంది. సామాన్య కుటుంబం నుంచి వచ్చిన సిరాజ్, నిఖత్ జరీన్‌లు అంతర్జాతీయంగా రాణిస్తున్నా రు. వారికి ఉద్యోగాలు ఇచ్చి ప్రోత్సహించనున్నాం.

ప్రభుత్వంపై విషం చిమ్ముతున్న ప్రతిపక్షం

సభను తప్పుదోవ పట్టించేలా, రైతులను రెచ్చగొట్టేలా, ప్రజల మెదళ్లలో వ్యతిరేక భావం నింపేలా ప్రభుత్వంపై ప్రతిపక్ష పార్టీ విషం చిమ్ముతోంది. ఆ విధానాన్ని మానుకోవాలి. భారాస పాలనపై ప్రజలకు ఒక అభిప్రాయం ఉండటంతోనే మాకు అధికారం ఇచ్చారు. హైదరాబాద్ నగరంలోని మూడు ప్రాంతాల నుంచి విమానాశ్రయానికి అనుసంధానం ఉండేలా ప్రభుత్వం ప్రణాళిక రూపొందించింది. ఉందానగర్ నుంచి కేవలం రెండున్నర కిలోమీటర్ల దూరంలో ఉన్న శంషాబాద్ విమానాశ్రయానికి ఎంఎంటీఎస్ రైలు అనుసంధానం చేద్దామని కేంద్ర ప్రభుత్వం ఏడున్నర సంవత్సరాల పాటు కోరినా గత ప్రభుత్వం అంగీకరించలేదు. అందులోని ఆంతర్యం ఏమిటో వారికే తెలియాలి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కోసం మేం ప్రత్యేక విధానం తీసుకువస్తాం. అధికారులు, మంత్రులతో మాట్లాడుతున్నప్పుడు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌కు కేటీఆర్‌తో సంబంధంపై చర్చ జరిగింది. మావాళ్లు మాట్లాడుతూ.. 'కేటీఆర్ వంద శాతం ఆర్టిఫిషియల్. జీరో శాతం ఇంటెలిజెన్స్' అంటూ వ్యాఖ్యలు చేయటం గుర్తుకొచ్చింది.

నేతన్నలకు బకాయిలెందుకు చెల్లించలేదు?

సిరిసిల్ల నేత కార్మికులకు రూ.275 కోట్ల బకాయిలను గత ప్రభుత్వం ఎందుకు చెల్లించలేదు? మేం అధికారం చేపట్టగానే పొన్నం ప్రభాకర్, ఆది శ్రీనివాస్ వచ్చి అడిగితే.. అప్పటికప్పుడు రూ.100 కోట్ల బకాయిలు తీర్చేందుకు నిధులు కేటాయించాను. ప్రతిపక్ష నాయకుడు సభకు వచ్చి బడ్జెట్‌పై మంచి సూచనలు చేస్తారనుకున్నాం. ఆయన రాలేదు. బడ్జెట్‌పై చీల్చిచెండాడుతామని ఆయన అంటే.. ఎందుకైనా మంచిదని బుల్లెట్ ప్రూఫ్ జాకెట్ వేసుకుని వచ్చాను. కేసీఆర్ వస్తారని.. సభ ప్రారంభానికి ముందే మంత్రి కోమటిరెడ్డి వచ్చి కూర్చున్నారు. 1995 నుంచి 2004 వరకు చంద్రబాబునా యుడు పరిపాలనలో చేసిన మంచి పనులను ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వాలు కొనసాగించటంతోనే హైదరాబాద్‌కు పెట్టుబడులు వస్తున్నాయి. అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలు ముగిసిపోయాయి. ఇక నిర్మాణాత్మక ప్రతిపక్ష పార్టీగా భారాస వ్యవహరించాలి" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు.

చర్చ..రచ్చ..!

- మొదటి పేజి తరువాయి

కాకి, తన ఇంటి మీద వాలితే కాల్చి చంపేస్తామని చెప్పి ఇప్పుడు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. తననే ఎందుకు టార్గెట్ చేస్తున్నారని సబిత ప్రశ్నించారు. దీంతో సీఎం తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని, సబితా ఇంద్రారెడ్డికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అంతకు ముందు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. తమ శాసన సభా పక్షాన్నే బీఆర్ఎస్ లో విలీనం చేసుకున్నారని గుర్తు చేశారు. ఒక దళితుడు ఎల్పీ నేతగా ఉండడాన్నీ జీర్ణించుకోలేక పోయారని అన్నారు. దీంతో సభలో గందరగోళం నెలకొంది. భోజన విరామం కోసం సభను వాయిదా వేశారు. అనంతరం మళ్లీ సభ ప్రారంభం కాగానే సబితా ఇంద్రారెడ్డికి క్షమాపణలు చెప్పాలని బీఆర్ఎస్ సభ్యులు పట్టుబట్టారు. వెల్ లోకి దూసుకెళ్లి సభను అడ్డుకొనే ప్రయత్నం చేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ మాట్లాడుతుండగా అడ్డుతగిలారు. చప్పట్లు కొడుతూ నిరసన తెలిపారు. ఇదే తరుణంలో డిప్యూటీ సీఎం ద్రవ్య వినిమయ బిల్లును ప్రతిపాదించగా.. స్పీకర్ సభలో ప్రవేశపెట్టగా ఆమోదం పొందింది.

ఆడబిడ్డల ఉసురు తగుల్తది: కేటీఆర్

అసెంబ్లీ వాయిదా తర్వాత బయటికి వచ్చిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మీడియా పాయింట్ సమీపంలో ఆందోళనకు దిగారు. ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం కేటీఆర్ మీడియాతో

మాట్లాడుతూ.. మహిళలని నమ్ముకుంటే బతుకు బస్టాండ్ అంటూ రేవంత్ మహిళలని అవమానించారని ఆరోపించారు. మహిళల్ని అవమానించిన రేవంత్ రెడ్డికి సీఎం కుర్చీలో కూర్చునే అర్హత లేదన్నారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని, తాము హయాంలో ఏ ఒక్కరినీ అవమానించలేదని చెప్పారు. ఇష్టం వచ్చినట్టు మాట్లాడడం సీఎంకు తగదని, సబితా ఇంద్రారెడ్డికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

మృత్యు దిబ్బలైన ఊళ్లు

- మొదటి పేజి తరువాయి

మండక్కై జంక్షన్, చూరాల్‌మల పట్టణం మృత్యు దిబ్బలుగా మారిపోయాయి. ఈ ప్రాంతంలో వ్యాపారానికి, పర్యాటకానికి అత్యంత కీలక ప్రదేశాలు ఆనవాళ్లు కోల్పోయాయి. పైకప్పు కోల్పోయిన భవనాలు,

ధ్వంసమైన వాహనాలు, భారీ రాళ్లు, బురదతో గుర్తించలేకుండా మారిపోయాయి. 'మొత్తం కోల్పోయాం. అందరూ దూరమయ్యారు. మాకేమీ మిగల్లేదు' అని ఈ ప్రాంతానికి చెందిన ఓ పెద్దాయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తన కుటుంబ సభ్యులను పోగొట్టుకున్న ఆయన వారి కోసం అన్వేషిస్తున్నారు. ఆయనలాంటివారు చాలా మంది తమవారి కోసం అన్వేషించడం బుధవారం ఈ ప్రాంతంలో కనిపించింది.

166 మృతదేహాలకు పోస్టుమార్టం పూర్తయింది. వాటిలో 96 మృతదేహాలను గుర్తించి బంధువులకు అప్పగించారు.

మండక్కైలో 450 నుంచి 500 ఇళ్లు ఉండేవి. వాటిలో ప్రస్తుతం కేవలం 34 నుంచి 49 మాత్రమే మిగిలాయి.

మృతదేహాలను గుర్తించి కుటుంబాలకు అప్పగించే పని సాగుతోంది.

సహాయక చర్యల్లో డిఫెన్స్ సెక్యూరిటీ కోర్‌కు చెందిన నాలుగు బృందాలు, ఎన్డీఆర్ఎఫ్‌కు చెందినవారు పాల్గొంటున్నారు. తాత్కాలిక వంతెనలను నిర్మించి బాధితులను వారు తరలిస్తున్నారు. హెలికాప్టర్లను వినియోగిస్తున్నారు.

కనీవినీ ఎరుగని విషాదం

కేరళలో ఇటువంటి ఉత్పాతాన్ని గతంలో ఎన్నడూ చూడలేదని ముఖ్యమంత్రి పినరయి విజయన్ తెలిపారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. బుధవారం క్యాబినెట్ సమావేశానంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. మండక్కై, చూరాల్‌మల ప్రాంతాలు పూర్తిగా విధ్వంసమయ్యాయని వివరించారు. 'రెండు రోజుల సహాయక చర్యల్లో 1,592 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించాం. 219 మందిని ఆసుపత్రుల్లో చేర్చాం. వారిలో 78 మంది చికిత్స పొందుతున్నారు. మిగిలిన వారిని పునరావాస శిబిరాలను తరలించాం' అని ముఖ్యమంత్రి తెలిపారు.

నేడు రాహుల్, ప్రియాంక రాక

లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంకాగాంధీ కొండ చరియలు విరిగిపడిన ప్రాంతాల్లో గురువారం పర్యటించనున్నారు.

ఒకే కుటుంబంలో 11 మంది గల్లంతు!

చూరాల్‌మల పట్టణానికి చెందిన జయన్ సోమవారం రాత్రి నిద్రిస్తున్న సమయంలో ఒక్కసారిగా వరద వస్తున్న శబ్దం వినిపించింది. దీంతో ఆయన ఇంటి నుంచి బయటకు వచ్చారు. అప్పుడే ప్రజలంతా పెద్దగా అరుస్తూ భవనాలపైకి ఎక్కారు. విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది. 3.30 గంటల సమయంలో ఆ ఇళ్లన్నీ వరదలో కొట్టుకుపోయాయి. రాళ్లు వచ్చి పడ్డాయి. ఒక్కసారిగా ఆ ప్రాంతమంతా నదిలా మారిపోయింది. ఈ ఘటనలో జయన్ భార్య తరఫు 11 మంది కుటుంబ సభ్యులు ఆచూకీ లేకుండా పోయారు.

తెలంగాణ గవర్నర్‌గా జిష్ణుదేవ్ వర్మ ప్రమాణ స్వీకారం

తెలంగాణ రాష్ట్ర గవర్నర్‌గా జిష్ణుదేవ్ వర్మ ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతో హైకోర్టు సీజే జస్టిస్ అలోక్ అరాధే ప్రమాణ స్వీకారం చేయించారు. గవర్నర్ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. జిష్ణుదేవ్ వర్మ 1957 అగస్ట్ 15న జన్మించారు. రామజన్మభూమి ఉద్యమం సమయంలో బీజేపీలో చేరారు. 2018-2023 మధ్య త్రిపుర ఉపముఖ్యమంత్రిగా పని చేశారు. బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడిగా కూడా పని చేశారు. జిష్ణు దేవ్ వర్మ త్రిపుర రాజకుటుంబానికి చెందిన వ్యక్తి.

ఇది మొత్తం తెలంగాణ ఆడబిడ్డలకు జరిగిన అవమానమే

అసెంబ్లీలో మహిళా ఎమ్మెల్యేలను అవమానించారంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ మహిళా శాసనసభ్యులపై అకారణంగా ముఖ్యమంత్రి నోరు పారేసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్కలను నమ్ముకుంటే బతుకు బస్టాండ్ అవుతుందని ముఖ్యమంత్రి చాలా నికృష్టంగా మాట్లాడారన్నారు. ఈ అవమానం కేవలం సబితక్కకు, సునీతక్కకు మాత్రమే జరిగింది కాదని... తెలంగాణ ఆడబిడ్డలందరికీ జరిగిన అవమానమన్నారు.

మహిళలను నమ్ముకుంటే బతుకు బస్టాండ్ అవుతుందని ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి మాట్లాడడం శోచనీయమన్నారు. ఈ ముఖ్యమంత్రి అన్-ఫిట్ ముఖ్యమంత్రి అన్నారు. నోరు జారితే ఎవరైనా వెనక్కి తీసుకుంటారు కానీ కండకావరంతో ముఖ్యమంత్రి ఆడబిడ్డలను అవమానించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ఆడబిడ్డల ఉసురు తగులుతుందని శాపనార్థాలు పెట్టారు. తమ ఇద్దరు మహిళా నేతలు కష్టపడి ప్రజల మధ్యలో తిరిగి నేతలైన గొప్ప ఆడబిడ్డలన్నారు. ప్రజల దీవెనలు... కార్యకర్తల ఆశీర్వాదంతో గెలిచి వచ్చారన్నారు.నీ లెక్క పార్టీలు మారి పదవులు తెచ్చుకున్న వాళ్ళు కారని ముఖ్యమంత్రిని ఉద్దేశించి అన్నారు. ఇప్పటికైనా సీఎం సిగ్గు తెచ్చుకొని... బుద్ధి తెచ్చుకొని బేషరతుగా తమ మహిళా సభ్యులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఏ మొహం పెట్టుకుని వచ్చావని వారిని ఉద్దేశించి ఉపముఖ్యమంత్రి అనడం అన్యాయమన్నారు. ఆడబిడ్డల గురించి అంత ధైర్యంగా మాట్లాడే అధికారం నీకు ఎవరు ఇచ్చారని భట్టివిక్రమార్కను నిలదీశారు.

పదేళ్లు అధికారంలో ఉన్నప్పటికీ తాము ఏ ఒక్కరోజైనా ఆడబిడ్డలను అవమానించామా? అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి గారిని ఏకవచనంతో మాట్లాడామంటూ అభ్యంతరం చెబితే, తాము వెంటనే సరిదిద్దుకున్నామన్నారు. అది తమకు కేసీఆర్ నేర్పిన సంస్కారం అన్నారు. అసెంబ్లీలో ఈరోజు మా ఆడబిడ్డలకు జరిగిన అవమానం మొత్తం తెలంగాణ ఆడబిడ్డలకు జరిగిన అవమానమే అన్నారు. ముఖ్యమంత్రి సిగ్గు, బుద్ధి జ్ఞానం తెచ్చుకొని సంస్కరించుకోవాలని హితవు పలికారు. ఆడబిడ్డలను అడ్డగోలుగా మాట్లాడి పారిపోయిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

బీమా పథకాలపై జీఎస్టీ తొలగించండి..

లైఫ్ ఇన్సురెన్స్, హెల్త్ ఇన్సురెన్స్ ప్రీమియంలపై చెల్లించే జీఎస్టీని తొలగించాలని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ లేఖ రాశారు. నాగపూర్ డివిజనల్ ఎల్ఐసీ ఉద్యోగుల సంఘం అభ్యర్థన మేరకు ఈ లేఖ రాసినట్లు ఆయన తెలిపారు.

జీవిత బీమా, ఆరోగ్య బీమా ప్లాన్స్‌పై జీఎస్టీని విధిస్తుండడంపై పలు వర్గాల నుంచి తీవ్ర విమర్శలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో జీఎస్టీని ఉపసంహరించుకోవాలని గడ్కరీ లేఖలో పేర్కొన్నారు. బడ్జెట్‌లో 18 శాతం జీఎస్టీని విధించిన విషయాన్ని గుర్తు చేశారు. లైఫ్ ఇన్సురెన్స్, హెల్త్ ఇన్సురెన్స్ అనేవి రక్షణ కల్పించడానికి, ప్రమాదాన్ని కవర్ చేయడానికి తీసుకునే పథకాలు అని, ఇలాంటి ప్రీమియంపై పన్ను విధింపు వద్దని గడ్కరీ కోరారు.

సాగునీటికి పెద్దవాటా

రాష్ట్రప్రభుత్వం ఓటాన్ ఎకౌంట్ బడ్జెట్‌కు ఆమోదం పొందింది. మొత్తం రూ. 1,29,972 కోట్లతో ప్రతిపాదించిన ఈ బడ్జెట్‌ను ఆమోదిస్తూ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ బుధవారం ఆర్డినెన్సు జారీచేశారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రాబోయే నాలుగు నెలల కాలానికి ప్రతిపాదించిన ఈ బడ్జెట్‌లో జలవనరుల శాఖకు కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేసింది. భారీ, మధ్య తరహా, చిన్ననీటి పారుదలకు రూ. 13,308.50 కోట్లు పెట్టుబడి వ్యయంగా కేటాయించింది. గత ఐదేళ్లలో నీరసించిన పలు ప్రాజెక్టుల పనులను పరుగులు పెట్టించేందుకు.. నీటిపారుదలకు భారీగా నిధులు ఇచ్చింది. వివిధ సంక్షేమ శాఖలకు కలిపి రూ.15,140 కోట్లు కేటాయించింది.గత వైకాపా ప్రభుత్వం జులై నెలాఖరు వరకు ఓటాన్ ఎకౌంట్ సమర్పించి పద్దులకు శాసనసభలో ఆమోదం పొందింది. ఆ గడువు బుధవారంతో తీరిపోయింది. ఈ నేపథ్యంలో ఆగస్టు 1 నుంచి ఖర్చులకు అనుమతి అవసరం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు, ఆదాయాలు, అప్పులు, పెండింగు బిల్లుల వంటి సమాచారాన్ని ఆర్థికశాఖ ఇంకా క్రోడీకరిస్తుండడం, అన్ని శాఖలతో సమన్వయం చేసుకుంటున్న నేపథ్యంలో పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టలేకపోతున్నట్లు ఈ ఆర్డినెన్సులో ప్రభుత్వం పేర్కొంది. దీంతో ఓటాన్ ఎకౌంట్‌కు ఆర్డినెన్సు జారీచేశారు. మొత్తం 40 ప్రభుత్వశాఖలకు రాబోయే నాలుగు నెలల ఖర్చులకు ఆర్డినెన్సు రూపంలో అనుమతి పొందారు.జలవనరుల శాఖలో గుత్తేదారులకు పెద్ద మొత్తంలో బిల్లులు పెండింగులో ఉన్నాయి. ప్రాజెక్టు పనుల బిల్లులు ఆగిపోవడంతో రాష్ట్రంలో అనేక ప్రాజెక్టుల పనులూ నిలిచిపోయాయి. తాజా కేటాయింపుల్లో పోలవరం నిధులూ కలిపి ఉంటాయి. ఆయా బిల్లులను ఈ బడ్జెట్‌లోకి బదిలీ చేసి, వాటికి బడ్జెట్ విడుదల చేస్తే నిధుల లభ్యతను బట్టి ఆ మొత్తాలను విడుదల చేసేందుకు, గుత్తేదారులు పనులు చేపట్టేందుకు వీలు కలుగుతుంది. ప్రస్తుతం చంద్రబాబు ప్రభుత్వం ఒక్కొక్కటిగా ప్రాజెక్టుల విషయంలో ప్రాధాన్యం ప్రకారం అడుగులు వేసేందుకు సిద్ధమవుతోంది. పోలవరం ఎడమ కాలువ ద్వారా ఎత్తిపోతల నీటిని మళ్లించేందుకు ఆ కాలువ పనులు ఏడాదిలోగా పూర్తిచేయాలనే సంకల్పంతో ఉంది. ఇందుకు రూ.1,000 కోట్లకు పైగా అవసరం. ఇతర ప్రాజెక్టుల పూర్తికీ అడుగులు వేయాలి. డెల్టా వ్యవస్థలో అవసరమైన పనులు చేపట్టడం, కాలువలు, పూడికతీత పనులు పూర్తిచేసేందుకు నిధులు కేటాయించినట్లు సమాచారం.

వీధి సర్కస్ లు-అగ్ని వలయాలే వారికి ఆలంబనాలు

- సర్కస్ కళాకారులకు సామాజిక సేవ కార్యకర్త మధుమోహన్రావు చే చిరు సన్మానం

పలమనేరు నియోజకవర్గం, జూలై 31 సి కె న్యూస్: ఇప్పుడు వీధి సర్కస్లు కనుమరుగు అయిపోయిన కాలం. సర్కస్ కళాకారులకు ఆదరణ కరువైన రోజులు.

కానీ, ఈరోజు పలమనేరులో ఆ పాతరోజుల వీధి సర్కస్ చూడముచ్చట గొలిపింది.

ఒంటి చక్రపు సైకిల్ విన్యాసాలు, అగ్ని వలయాలలోఎగిరి అటువైపుకు, ఇటు వైపుకు దూకడం, ఇనుప వృత్తంలో ఇద్దరు నుండి ముగ్గురు దూరి బయటకు రావడం, దారం పైన నడవడం, లాంగ్ జంప్, హై జంప్ ఒక్కటేమిటి జిమ్నాస్టిక్స్ అని చెప్పవచ్చు. ఇలా ప్రదర్శించి అందరి మెప్పులు పొందిన శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి సైకిల్ సర్కస్.

సర్కస్ వారు మాట్లాడుతూ.... మా పూర్వీకుల నుండి వచ్చిన విద్య అని, దానిని ప్రదర్శించి మేము పొట్ట నింపుకుంటున్నామని, ప్రతి ఊరిలో ఈ విధంగా ప్రదర్శనలు ఇచ్చి వారిచ్చిన కానుకలు తీసుకుంటున్నామని వారు తెలియజేశారు.

ఈ సందర్భంగా సామాజిక సేవా కార్యకర్త మధుమోహన్రావు వారికి శాలువా కప్పి నగదు,భోజనము ఇచ్చారు.

మధుమోహన్రావును సర్కస్ వారు పొగడ్తలతో ముంచెత్తారు.

మేము ఎంత కష్టపడినప్పటికీ, మా దగ్గరకు చాలామంది రారు.అటువంటిది మధుమోహన్రావు మమ్మల్ని ఆప్యాయంగా పలకరించి, మాకు చిరు సత్కారం చేసినందుకు సంతోషంగా ఉందని, ఈ సందర్భంగా సర్కస్ వారు తెలియజేశారు.

చిగురిస్తున్న ఆశలు,కృష్ణ ఆయకట్టులో జోరు అందుకున్న వరి నాట్లు

సికే న్యూస్ వేములపల్లి జూలై 31 : నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ ఆయకట్టు ప్రాంతంలోని వేములపల్లి మండల మరియు పరిసర ప్రాంతాలలో ఎగువ నుండి వస్తున్నటువంటి వరద ద్వారా శ్రీశైలం ప్రాజెక్టు పూర్తి స్థాయిలో నిండి నాగార్జునసాగర్ ప్రాజెక్టు లోనికి భారీగా వరద వస్తుండడంతో శ్రీశైలం గేట్లు ఎత్తి లక్షల క్యూసెక్కులు నీటిని క్రిందికి వదులుతుండడంతో ఆయకట్టులోని ప్రజలు సంతోషానికి లోనై గత రెండు సంవత్సరాల నుండి పాడుబడినటువంటి భూమిలో పిచ్చి చెట్ల మొక్కలను కొట్టి సేద్యానికి సిద్ధమవుతున్నారు ఇకపోతే జూన్ మొదటి వారంలో రూతుపవనాల ధ్వార కొంతమేర వర్షాలు కురవడం అంతలోనే జులై చివరి వారం వరకు వర్షాలు మోహం చాటి వేయడంతో కరువు ఛాయలు అల్మకుంటాయేమోనని బోర్ బావుల పైనే ఆధారపడి వలసి వస్తుందని ఆందోళనకు గురైన రైతన్నలు ఎగువన ఉన్నటువంటి మహారాష్ట్ర కర్ణాటక రాష్ట్రాలలో భారీ వర్షాలు కురుస్తుండడంతో కృష్ణమ్మ నాగార్జునసాగర్ లోనికి పరుగులెడుతుండడంతో మరో కొన్ని రోజులలో నాగార్జునసాగర్ ఎడమ కాలవకు నీటిని విడుదల చేస్తారు అనే ప్రకటనతో కొత్త ఆశలు చిగురిస్తున్నాయని రైతన్నలు అన్నారు

ఆగస్ట్ 9న హలో మాల చలో ఢిల్లీ...

- అల్లాడి పాల్ రాజ్ పిలుపు

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),జూలై 31,భద్రాచలం ఏ ఎస్ ఆర్ కాలనీ లో మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం పుట్ట రవి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాల మహానాడు జిల్లా అధ్యక్షులు అల్లాడి పౌల్ రాజ్ పాల్గొని మాట్లాడుతూ.... ఢిల్లీ లోని జంతర్ మంతర్ లో ఆగస్ట్ 9న జరిగే మాలల మహా ధర్నాన్ని జయప్రదం చేయాలని అన్నారు. మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో జరిగే ధర్నాకు మాల మేధావులు, మాల ఉద్యోగులు,మాల విద్యార్థులు, మాల యువకులు, మాల మహిళలు ఐక్యత తో ఢిల్లీ కదిలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బర్ల రామకృష్ణ, బట్ట రాఘవులు,సామెల్,నాని బాబు, శ్యామ్,రాజు, కృష్ణ, శ్రీను, సందీప్,హరీష్ ఏసు, తదితరులు పాల్గొన్నారు.

రాబోయే రోజుల్లో బి.ఎస్.ఎన్.ఎల్ కు పూర్వవైభవం..

- అతి తక్కువ ధరకే టారీఫ్ ప్లాన్స్..
- కొత్తగూడెంలో ఉద్యోగులు, సిబ్బంది ప్లే కార్డ్స్ తో బైక్ ర్యాలీ చేపట్టి అవగాహన..
- మెరుగైన సేవలు అందిస్తాం.. ఎంజీఎం జి.సుభాష్..


BSNL
FTTH (Fiber Net)
4G
LONG LIVE
SAVE BSNL SAVE INDIA
LEASEDLINE
భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్
BSNL - మెగా మేళా
BSNL 4G SIM FREE
BSNL Fiber Net Wifi 5G Modem FREE
రూ. 108/- 1 GB / Day Validity 28 Days
ఫ్రీ అన్‌లిమిటెడ్ వాయిస్ కాల్స్
ప్రతి రోజు 100 SMS ఉచితం
రూ. 249/- 2 GB / Day Validity 45 Days
BSNL-Kothagudem

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),జూలై 31,భారత ప్రభుత్వ రంగ సంస్థ అయిన భారత్ సంచార నిగం లిమిటెడ్ (బి.ఎస్.ఎన్.ఎల్) ను ఆదరించాలని ఏజీఎం జి. సుభాష్ కోరారు. బుధవారం జిల్లా కేంద్రమైన కొత్తగూడెం లో ఉద్యోగులు, సిబ్బంది ప్లే కార్ద్స్ చేత పట్టుకొని బైక్ ర్యాలీ ని నిర్వహించి వినియోగదారులకు, ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ ర్యాలీ కొత్తగూడెం డి.ఈ కార్యాలయం నుంచి సెంట్రల్ పార్క్ వరకు, తిరిగి విద్యానగర్ కాలనీ బైపాస్ రోడ్డు వరకు కొనసాగింది. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏజీఎం మాట్లాడారు.ఈ సందర్భంగా..దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలో ఒక వెలుగు వెలిగి.. మొదటి స్థానంలో ఉన్న బి.ఎస్.ఎన్.ఎల్ తిరిగి పూర్వవైభవం సంతరించు కుంటుదని ఆశాభావం వ్యక్తం చేశారు. టెలికాం రంగంలోనే రారాజుగా కొనసాగి.. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రైవేట్ రంగానికి ధీటుగా వినియోగదారులకు సేవలు అందిస్తున్నారు ఇటీవల ప్రైవేట్ రంగంలోని వివిధ రకాల నెట్వర్క్ సంస్థలు తమ టారీఫ్ ప్లాన్స్ ను అమాంతం పెంచడంతో వినియోగదారుల చూపులు మరోసారి బి.ఎస్. ఎన్.ఎల్ వైపు వస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు.ఈ క్రమంలోనే అన్నీ కంపెనీల కష్టమర్ దేవుళ్లను అక్షరించేలా బి.ఎస్.ఎన్.ఎల్ ఆకర్షణీయమైన పథకాలు ప్రవేశపెట్టి అమలు చేయడం ప్రారంభించిందని, వాటిని ప్రజల్లోకి తీసుకువెళ్లి విస్తృత ప్రచారానికి శ్రీకారం చుట్టినట్లు స్పష్టం చేశారు.ప్రస్తుతం ఇతర కంపెనీలతో పోల్చుకుంటే బి.ఎస్.ఎన్.ఎల్ ట్రారీఫ్ ధర పర్వాలేదనేలా ఉన్నాయని వినియోగదారులు తెలుపుతున్నారని సంతోషం వ్యక్తం చేశారు. పూర్తి స్థాయిలో సిగ్నల్స్, ఇంటర్నెట్ స్పీడ్, సర్వీస్ లు అందుబాటులో ఉండడం వినియోగదారులకు కలిసివచ్చే అంశంగా ఉందని అభిప్రాయాలను స్వాగతిస్తున్నట్లు పేర్కొన్నారు.గత నెలరోజుల నుంచి భద్రాద్రి జిల్లాలో ఫ్రీ సిమ్ మేళా నిర్వహిస్తున్నామని దానికి అపూర్వ స్పందన లబిస్తుదన్నారు. వివిధ నెట్వర్క్ నుండి పోర్ట్ అవుట్ చేసుకొని బి.ఎస్.ఎన్.ఎల్ నెట్వర్క్ లోకి వస్తున్నట్లు తెలిపారు. ఈ మేళాలో వినియోగ దారులకు 4జి సిమ్ కార్డును ఉచితంగా అందజేసి వారుకోరుకున్న టారీఫ్ రీఛార్జ్ కే చెల్లిపులు తీసుకుంటున్నామని తెలిపారు.బిఎస్ఎన్ఎల్ సంస్థకు పూర్వవైభవం తీసుకువచ్చే దిశగా ప్రణాళిక బద్ధంగా, ఉన్నతాధికారుల సూచనలు మేరకు పనిచేస్తున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో ఎఫ్.టి.టి.హెచ్, ల్యాండ్ ఫోన్ లను ప్రజలకు మరింత చేరువ చేసే పనిలో నిమగ్నమవుతున్నారని తెలిపారు.చౌక ధరలకే తమ మొబైల్ వినియోగ దారులకు 4జి సేవలను అందిస్తుందన్నారు. వినియోగ దారులు ఈ అద్భుత అవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు.

ఈ బైక్ ర్యాలీ కార్యక్రమంలో ఎస్ డి ఓ పి బానోత్ సక్రు, ఎస్ డి ఈ మదన్ గోపాల్, షకీల్, గోపి రాజేష్, అజయ్, జే టి ఓ లాలు నాయక్, అశోక్, రామరాజు, సందీప్, గణేష్, నరేష్, అంకిత్, రమేష్, నీరజ, సైదులు, ఆఫీస్ సూపరింటెండెంట్ శివరాంజీ, జె ఈ లు నూర్ మహమ్మద్, జైపాల్ రెడ్డి, మాన్ సింగ్, ఆశీర్వాదం, టెక్నీషియన్లు నిరంజన్, రాంకుమార్, నారాయణ, వెంకటేశ్వర్లు, సుజాత, సీత, బి ఎస్ ఎన్ ఎల్ రిటైర్డ్ ఉద్యోగులు రమేష్, శ్రీనివాస్, మజీద్, విక్టర్, డేనియల్, జాన్సన్, ఫ్రాంచైజీస్ మురళి, బాలు, పాషా, యాదగిరి,బాలాజీ,నాగరాజు, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

అతి తక్కువ ధరకే టారీఫ్ ప్లాన్స్ :

బి.ఎస్.ఎన్.ఎల్ లో కేవలం రూ. 108 లకే 28 రోజుల పాటు అన్ లిమిటెడ్ మొబైల్ కాల్స్, ప్రతిరోజూ 1జి.బి డేటా, 100 ఉచిత ఎస్.ఎమ్.ఎస్ వినియోగించుకోవచ్చు.అదేవిధంగా రూ. 249 లకే 45 రోజుల పాటు అన్ లిమిటెడ్ మొబైల్ కాల్స్, ప్రతిరోజూ 2జిబి డేటా, 100 ఎస్.ఎమ్.ఎస్ ఉచితంగా పొందవచ్చు. మరెన్నో ఆఫర్లు వినియోగదారులకు అందుబాటులో ఉన్నాయి.

పదవీ విరమణ సివిల్ ఉద్యోగి దేవదాసు దంపతుల ను సన్మానించిన సింగరేణి రైల్వే కాంట్రాక్ట్ కార్మికులు.

ఈ రోజు పదవీ విరమణ చేయుచున్న ఉద్యోగి (లకు)
పదవీ విరమణ శుభాకాంక్షలు

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),జూలై 31,గత 35 సంవత్సరాలుగా సింగరేణి సంస్థ సివిల్ ఉద్యోగిగా విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేయడంతో పాటు సింగరేణి కాంటాక్ట్ కార్మికుల సమస్యలు ఏవైనా చెప్పిన వెంటనే పరిష్కారానికి కృషిచేసి అందరి మన్ననలు పొంది పదవీ విరమణ చేస్తున్న గూడెపు దేవదాస్ రమాదేవి దంపతులకు ఉద్యోగ విరమణ సందర్భంగా మణుగూరు ఏరియా సింగరేణి రైల్వే కాంటాక్ట్స్ కార్మికులు బుధవారం నాడు స్థానిక జిఎం కార్యాలయం లో జరిగిన పదవీ విరమణ సన్మాన సభలో శాలువా పుష్ప గుచ్చంతో ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో ఏ మంగీలాల్ ,కే గురుమూర్తి, యు శివరామకృష్ణ, కే శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

రానున్న రోజుల్లో అధికారం మనదే...!

- బీఆర్ఎస్ కార్యకర్తలు ఎవరు అధైర్య పడొద్దు
- కార్యకర్తలకు అండగా ఉంటా
- కొల్లాపూర్ నియోజక వర్గ బీఆర్ఎస్ మాజీ శాసనసభ్యులు భీరం హర్షవర్ధన్ రెడ్డి

సీకే న్యూస్ ప్రతినిధి, కొల్లాపూర్:కొల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే భీరం హర్షవర్ధన్ రెడ్డి హాజరయ్యి మున్సిపాలిటీ పరిదిలోని ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు అనంతరం ప్రజలు మాట్లాడుతూ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న మాయ మాటల రాజకీయంపై మండిపడుతూ ఆవేదన వ్యక్తం చేశారు నేటికి కూడా ఆరు గ్యారెంటీలలో ఒక్క గ్యారెంటీ కూడా పూర్తిస్థాయిలో అమలు కాలేదని వారు తెలిపారు అనంతరం వారు బీఆర్ఎస్ పార్టీ మళ్ళీ బలపడడానికి గల సూచనలు మాజీ ఎమ్మెల్యే కు తెలిపారు అలాగే అన్ని వార్డులలో కమిటీ లు ఏర్పాటు చేస్తే పార్టీ బలపడుతుందనీ వారు తెలిపారు మాజీ ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి త్వరగా కమిటీలు ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది అనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న రోజుల్లో అధికారం మనదేనని వారికి తెలిపారు ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ప్రజల్లో మార్పు మొదలైందని ప్రతి ఒక్కరు కూడా బీఆర్ఎస్ అధినేత కేసిఆర్ వైపు చూస్తున్నారని ఆయన తెలిపారు ఇప్పటికే బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి వెళ్లిన ఎమ్మెల్యేలు మంత్రులలో మళ్ళీ మార్పు మొదలైందని బీఆర్ఎస్ ఘర్ వాపాసి అంటూ తిరిగి వస్తున్నారని ఆయన స్పష్టం చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల తోనే వారి పతనం ప్రారంభమవుతుందని ఆయన విమర్శించారు రానున్న రోజుల్లో మళ్లీ అధికారంలోకి రాబోతున్నామని ఆయన కార్యకర్తలకు తెలిపారు కార్యకర్తలు ఎవరు అధైర్య పడొద్దని గుర్తు చేశారు నియోజకవర్గంలో బీఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ అరెస్టులు అక్రమ నిందలు వంటివి జరుగుతున్నాయని వీటికి త్వరలోనే బుద్ధి చెప్తామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని మాజీ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

మానవ దృక్పథంతో తోటి కార్మికుల ఆర్థిక సాయం

- షాద్ నగర్ కార్ మెకానిక్ అసోసియేషన్ ధైర్యం
- కార్మికులకు తోటి కార్మికులే అండ

సి కే న్యూస్ : జూలై 31 , గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో ఫరూక్ నగర్ కి చెందిన శివ కార్ మెకానిక్ మరణం చెందడం జరిగింది.మెకానిక్ శివ కుటుంబానికి తోటి మెకానిక్లు అండగా మెకానిక్ యూనియన్ తరుపున ఆర్థిక సహాయం 1,20,000 రూపాయలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెకానిక్ యూనియన్ ప్రెసిడెంట్ శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ షాద్ నగర్ కార్ మెకానిక్ యూనియన్ లో ఉన్న ప్రతి మెకానిక్ కు సంబంధిత ప్రతి కార్యానికి ప్రతి సమస్యకు యూనియన్ అండగా ఉంటుందని యూనియన్ తరుపున సహాయ సహకారాలు అందజేస్తామని ప్రతి మెకానిక్ కార్మికునికి మా యూనియన్ అండగా ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమానికి షాద్ నగర్ కార్ మెకానిక్ యూనియన్ ప్రెసిడెంట్ శ్రవణ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ప్రవీణ్ గౌడ్, మరియూ, హర్షవర్ధన్ రెడ్డి, జంగారెడ్డి, మధు గౌడ్, సునీల్ గౌడ్, రాజశేఖర్ రెడ్డి, తిరుపతయ్య గౌడ్, శ్రీను, గణేష్, ఇర్ఫాన్, ఉమర్, తరుణ్, సురేష్ గౌడ్, మధు గౌడ్, సుధాకర్ గౌడ్, శివ, దామోదర్, రాజు రెడ్డి, గోవింద్, మహేష్, రాజశేఖర్ రెడ్డి, మురళి రెడ్డి, వినయ్ రెడ్డి, నరేష్, రాకేష్ రెడ్డి, శ్రీకాంత్, రవి, మరియు తదితరులు పాల్గొన్నారు

బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో ప్రవేశానికి లాటరీ ద్వారా బాల బాలికలను ఎంపిక చేసిన ఐటీడీఏ పి ఓ.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),జూలై 31,గిరిజన విద్యార్థినీ, విద్యార్థుల విద్యాభివృద్ధి కొరకు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలల్లో చదువుతున్న గిరిజన విద్యార్థిని, విద్యార్థుల కొరకు అనేక వసతి సౌకర్యాలు కల్పించామని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు.

బుధవారం తన ఛాంబర్ లో ఖమ్మం జిల్లాలోని గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న, బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో ప్రవేశానికి ఖమ్మం జిల్లాలోని గిరిజన బాల, బాలికలు 29 మంది దరఖాస్తు చేసుకోగా వారిని పిల్లల తల్లిదండ్రులు, కమిటీ సభ్యుల సమక్షంలో ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా పారదర్శకంగా అందరి సమక్షంలో లాటరీ ద్వారా బాల బాలికలను ఎంపిక చేశామని అన్నారు. 6వ తరగతిలో రెండు సీట్లకు గాను ముఖర చైతన్య, తుమ్మిశెట్టి నక్షత్ర ,ఎరుకల కులానికి చెందిన వారని, 8వ తరగతిలో హరీష్, కృష్ణ, కిషోర్, సూర్య, తేజ, భాను ప్రకాష్ ,స్వాతిక ,లంబాడ కులం నాకు చెందిన బాలురకు కేటాయించ బడినదిని, ఫణి కుమార్ ఎరుకల కులానికి చెందిన బాలుడని, 9వ తరగతిలో వడితియా నాని, లంబాడ కులానికి చెందిన వారు లక్కీ డ్రాలో సీట్లు లభించాయని ఆయన అన్నారు. 06,08,09 కేటగిరీలలో ఐదుగురిని వెయిటింగ్ లిస్టులో లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేసామని ఆయన అన్నారు. డ్రాలో సీటు వచ్చిన పిల్లలు ఆయా తరగతులలో చేరకపోతే వెయిటింగ్ లిస్టులో ఉన్న పిల్లలకు సీట్లు కేటాయించ బడతాయని ఆయన అన్నారు.పిల్లల యొక్క తల్లిదండ్రులు బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో సీట్లు సంపాదించిన పిల్లలను తప్పని సరిగా చేర్పించాలని తెలుపుతూ, సీట్లు లభించిన బాల బాలికలకు ఆయన అభినందిస్తూ, బాగా చదివి మీ తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తేవాలని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో ఖమ్మం డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని విజయలక్ష్మి, డీఈఓ కార్యాలయం సి ఎం ఓ రాజశేఖర్, ఏవో నారాయణరెడ్డి, అకౌంటెంట్ శ్రీనివాస్ విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కోర్ర రాములు గుండెపోటుతో మరణించడంతో పార్థివ దేహాన్ని నివాళులర్పించిన కామిరెడ్డి శ్రీలత.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),జూలై 31,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం నకిరిపేట గ్రామానికి చెందిన కోర్ర రాములు (45) సంవత్సరాలు గుండెపోటుతో మరణించడంతో విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి మృతుడి పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పిన... బూర్గంపాడు మండల జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కేలోత్ శివ, బానోత్ కృష్ణ, తాటి ఎర్రయ్య, పలువురు పార్టీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

వనమహోత్సవంలో భాగంగా ఏర్పాటు చేసిన హరితవనాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),జూలై 31, బుధవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన తో కలిసి లక్ష్మీదేవి పల్లి మండలం ప్రశాంతి నగర్ గ్రామ పంచాయతీ మోడల్ అంగన్వాడి మరుగుదొడ్లు మరియు రేగళ్ల, బావోజీ నగర్ తండాల్లో ఏర్పాటు చేసిన హరితవనాలను పరిశీలించారు. ముందుగా లక్ష్మీదేవి పల్లి మండలం ప్రశాంతి నగర్ గ్రామ పంచాయతీలో ఉపాధి హామీ పథకం కింద అంగన్వాడీ పాఠశాలలో చిన్నపిల్లలు మరియు గర్భిణీ స్త్రీలకు ఉపయోగపడే విధంగా నిర్మించిన మోడల్ మరుగుదొడ్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

అనంతరం వనమోహత్సవంలో భాగంగా రేగళ్ల మరియు బావోజి తండాల్లో హరితవనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వనమహోత్సవం కార్యక్రమం అని రాష్ట్రంలో అడవులను పెంచడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా రేగళ్ల గ్రామంలో ఖాళీగా ఉన్న 12 ఎకరాల అటవీ ప్రాంతంలో 6000 మొక్కలను ఉపాధి హామీ పథకం ద్వారా నాటామని తెలిపారు. నాటిన మొక్కల్లో ఉసిరి, చింత, నేరేడు, వేప,రాగి,వెలగా, సీతాఫలం మరియు మామిడి తదితర మొక్కలు ఉన్నాయని తెలిపారు. మొక్కకు మొక్కకు మధ్యసరైన దూరము మరియు ఒక పెద్ద మొక్క తదుపరి ఒక చిన్న మొక్క ఉండే విధంగా ప్లాంటేషన్ చేయాలని అధికారులకు సూచించారు. వచ్చే బుధవారం ఉదయం 6:30 గంటలకు గ్రామంలోని యువకులతో పాటు నేను కూడా వస్తాను అందరం కలిసి నాటిన మొక్కలకు పాదులు చేద్దాం అని తగిన ఏర్పాట్లు చేయవల సిందిగా స్థానిక అధికారులను ఆదేశించారు. ప్రతి గ్రామ పంచాయతీల్లో ప్రయోగాత్మకంగా ఉపాధి హామీ పథకం ద్వారా ఒక నీటి కుంట ఏర్పాటు చేసి అజోల్లా పంపకం చేపట్టాలని సూచించారు.

అనంతరం మైలారం గ్రామంలో మునగ ప్లాంటేషన్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ ఆర్ జి ఎస్ ద్వారా మునగ పంటను వేస్తున్న వారికి అన్ని విధాలుగా ప్రోత్సాహకాలు, సబ్సిడీలు అందుతాయని తెలిపారు. రైతులు ఒక పంట మీదనే ఆధారపడకుండా సీజన్ వారీగా పంటను పండిస్తూ, ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీదేవిపల్లి, ఎంపీ ఓ, అసిస్టెంట్ ఇంజనీర్, ఏపీవో ఈజీఎస్, గ్రామ పంచాయతీ సెక్రటరీ, గ్రామపంచాయతీ సిబ్బంది, ఉపాధి హామీ పథకం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రెండు బైకులు ఢీ కొట్టుకొనడంతో ఒకరు మృతి

సీ కే న్యూస్ చేగుంట జులై 31 రిపోటర్ (కొండి శ్రీనివాస్)మెదక్ జిల్లా ఉమ్మడి చేగుంట మండల్ మసాయిపేట్ గోసాన్ పల్లి తండా దగ్గర అతివేగంగా వస్తున్న రెండు మోటర్ సైకిల్ ను ఢీ కొట్టడంతో ఘటనలో ఒకరు మృతి చెందారు, చేగుంట ఎస్సై, బాలరాజు, ఏఎస్ఐ రవీందర్ తెలిపిన వివరాలు ప్రకారం శివంపేట్ మండల్ తోపాకుల పల్లి గ్రామానికి చెందిన గాంతి శివ లక్ష్మి, (50) చందాయి పేట్ గ్రామం లో దావత్ నిమిత్తం వస్తున్నప్పుడు ఎదురు ఎదురుగా వచ్చిన రెండు బైకులు డి కొట్టడంతో మృతి చెందారని చెప్పారు, , చేగుంట ఎస్సై బాలరాజ్ కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు

మెదక్ ఎస్పీ నీ కలిసిన కాంగ్రెస్ .దుబ్బాక ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి

సీ కె న్యూస్ చేగుంట జులై 31 రిపోటర్ (కొండి శ్రీనివాస్) మెదక్ జిల్లా ఎస్పీ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించిన దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి . ఈ కార్యక్రమంలో చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ విజయ పాల్ రెడ్డి సంద్రుగు శ్రీకాంత్ దుబ్బాక యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అంకన్న గారి సాయి కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

వలిగొండమాజీ ఎంపీపీ . అరూర్ మాజీ సర్పంచు .

కీ.శే తుమ్మల నర్సయ్య గారి ప్రథమ వర్ధంతి.

సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూలై 31. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని నరసయ్య గూడెం కీర్తిశేషులు తుమ్మల నరసయ్యగారి ప్రథమ వర్ధంతి సందర్భంగా తుమ్మల నరసయ్య సేవా సమితి అరూర్ సభ్యులు వారి యొక్క చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన యొక్క ఆత్మ శాంతి కలగాలని దేవుణ్ణి కోరుకుంటూ తుమ్మల నరసయ్య సేవాసమితి అరుర్ సభ్యులు కోరుకున్నారు .

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు జిల్లా నాయకులు మండల నాయకులు గ్రామ నాయకులు ప్రతి ఒక్క గ్రామం నుంచి వచ్చిన ప్రజలు కార్యకర్తలు మరియు వివిధ మండల పార్టీ నాయకులు జిల్లా పార్టీ నాయకులు రాష్ట్ర పార్టీ నాయకులు అఖిలపక్ష నాయకులు వివిధ గ్రామాల నుంచి వచ్చిన గ్రామ పెద్దలు మహిళలు యువకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా కిరణ్ ఫ్లెక్స్ ప్రింటింగ్ వార్షికోత్సవం.

- యాచకులకు, వృద్ధులకు అన్నదానం.
- హాజరైన ట్రాఫిక్ ఎస్ఐ మధు ప్రసాద్.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),జూలై 31,భద్రాచలం పట్టణంలోని చర్ల రోడ్డులో గల కిరణ్ ఫ్లెక్స్ ప్రింటింగ్ వార్షికోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ట్రాఫిక్ ఎస్ఐ మధు ప్రసాద్ హాజరై కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కస్టమర్ల కు మారుతున్న కాలానికి అనుగుణంగా సేవలందించి వారి ప్రశంసలు పొందాలని సూచించారు వ్యాపారంలో ఎన్నో ఒడిదుడుకులు ఉంటాయని, వాటన్నిటిని దాటుకుంటూ 12వ వార్షికోత్సవం జరుపుకోవడం చాలా సంతోషం గా ఉందన్నారు వ్యాపారంతో పాటు ప్రజా సమస్యలపై జర్నలిస్టుగా కిరణ్ కీలకపాత్ర పోషిస్తున్నారని ఆయన కొనియాడారు. అనంతరం ట్రాఫిక్ ఎస్సైను కిరణ్ ఫ్లెక్స్ యజమాని శాలువాతో సత్కరించారు. అనంతరం పట్టణ ప్రముఖులు గాదె మాధవరెడ్డి మాట్లాడుతూ.... ఒత్తిడితో కూడుకున్న జర్నలిజంలో ఉంటూ ఫ్లెక్స్ ప్రింటింగ్లో రాణించడం సాధ్యమైన విషయం కాదని అన్నారు. రానున్న రోజుల్లో వ్యాపారంలో మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. వార్షికోత్సవం రోజు వృద్ధులకు, యాచకులకు అన్నదాన కార్యక్రమం చేయడం ఉన్నతమైన ఆలోచన అన్నారు.

యాచకులకు అన్నదాన కార్యక్రమం

కిరణ్ ఫ్లెక్స్ ప్రింటింగ్ వార్షికోత్సవం సందర్భంగా బస్టాండ్, రామాలయం ఏరియా లతో పాటు పట్టణ ప్రధాన రహదారుల్లో ఉన్నటువంటి 50 మంది వృద్ధులకు, యాచుకులకు భోజనం ప్యాకెట్లతోపాటు వాటర్ బాటిల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కొప్పుల మురళీ, మీడియా మిత్రులు శ్రీనివాస్, సుధీర్, పండు,జీవన్, శ్రేయోభిలాషులు మోహన్ ట్రైలర్స్, బాలు, రవి కుమార్, గోపి,వినయ్, రవి,పులి ప్రసాద్, తెనాలి, పవన్, సాయి,శశి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మొదటి సం" జూనియర్ ఇంటర్ లో మిగిలిన సీట్ల భర్తీకు ఆహ్వానం.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),జూలై 31, ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల 2024-25 విద్యా సంవత్సరానికి గాను మొదటి సంవత్సరం జూనియర్ ఇంటర్ లో మిగిలిన సీట్ల భర్తీ కొరకు మూడవ విడత స్పాట్ కౌన్సిలింగ్ భద్రాచలం గిరిజన గురుకుల పాఠశాలలో నిర్వహించడం జరిగిందని ఆర్సిఓ గురుకులం నాగార్జున రావు అన్నారు. బుధవారం భద్రాచలం లోని గిరిజన గురుకుల పాఠశాల లో భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి బి.రాహుల్ ఆదేశానుసారం ఉమ్మడి ఖమ్మం జిల్లా లోని గురుకుల కళాశాల ఎస్ ఓ ఈ కళాశాలల ప్రిన్సిపాల్ ల ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులకు పారదర్శకంగా సీట్లు భర్తీ కౌన్సిలింగ్ నిర్వహించామని ఆయన అన్నారు. బాలికలకు మొత్తం 72 సీట్లకు గాను 10 సీట్లు,అదే విధంగా బాలురకు 286 సీట్ల గాను 07 సీట్లు ఈ కౌన్సిలింగ్లో భర్తీ చేయడం జరిగిందని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో దమ్మపేట ప్రిన్సిపాల్ జాన్ నాయక్, భద్రాచలం సి ఓ ఇ ప్రిన్సిపాల్ పద్మావతి, సింగరేణి ప్రిన్సిపాల్ హరికృష్ణ, తిరుమలాయ పాలెం ప్రిన్సిపాల్ భాస్కరరావు, మణుగూరు ప్రిన్సిపాల్ రాణి, కె ఎస్ డి సైట్ ప్రిన్సిపాల్ రమేష్, కృష్ణ సాగర్ ప్రిన్సిపాల్ రాజారాం, వివిధ కళాశాలల లెక్చరర్స్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

పదవి విరమణ పొందుతున్న బి.వి.ఎస్ శర్మకి సన్మానం.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),జూలై 31,కొత్తగూడెం ఏరియా జిఎం ఆఫీస్ కార్యాలయం లోని కాన్ఫరెన్స్ హాల్ నందు ఈనెలలో పదవీ విరమణ పొందుతున్న . బి.వి.ఎస్ శర్మకి సన్మానం కార్యక్రమం ను నిర్వహించారు. ఈ కార్యక్రమము కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు అధ్యక్షతలో డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ మరియు ప్లానింగ్) జి. వెంకటేశ్వర రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని పదవి విరమణ పొందుతున్న బి.వి.ఎస్ శర్మకి ఘనంగా పుష్పగుచ్చం తో మరియు శాలువాలతో కొత్తగూడెం ఏరియాలోని అధికారులు మరియు జిఎం కార్యాలయంలోని అధికారులందరూ ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ . బి.వి.ఎస్ శర్మ, డి.జి.ఎం. (ఎం.వి.టి.సి) కంపెనీకి చేసిన సేవను గురించి కొనియాదారు. ఈ కార్యక్రమములో కొత్తగూడెం ఏరియా జిఎంతో పాటు ఎస్.ఓ.టు జిఎం జి వి కోటిరెడ్డి, ఎజిఎం (సివిల్) సిహెచ్. రామకృష్ణ, ఎజిఎం (ఫైనాన్స్) కే. హన సుమలత, డీజీఎం (ఐ ఈ డి) ఎన్. యోహాను, జీకేఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం రమేష్, అధికారులు పాలడుగు శ్రీనివాస్, కే.వి.ఆర్ . ప్రకాశ్, కరీముల్లా, వి.మధుకర్, తోట సత్యనారాయణ, ఎస్. సదానందం, ఎస్. శ్రీ రామచంద్ర మురళి, మదన్మోహన్, బి మాధవ్, ఎ. ఉపేందర్ బాబు, అనిల్, బి శంకర్, శేషశ్రీ, ఎం. శ్రావణ్ కుమార్, జి.సంఘ మిత్ర, మరియు ఇతర అధికారులు, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

భూమి తీసుకున్నారు పరిహారం ఇవ్వలేదు.. యాతాలకుంట రైతుల ఆవేదన.

- మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే రాగమయి దయానంద్ ప్రత్యేక చొరవ చూపి పరిహారం ఇప్పించాలి.
- రైతులపై దయ చూపండి... పరిహారం ఇవ్వండి.

సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.

లక్షల ఎకరాలు సస్య శ్యామలంగా ఉండాలంటే సీతారామ ప్రాజెక్ట్ ఎంతో కీలకమైంది ,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టు ప్రతిష్టాత్మకంగా చేపట్టింది సీతారామ సక్సెస్ అయితే ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సాగునీరుకి ఇబ్బంది ఉండదు అనే ఉద్దేశంతో, రైతు ఆర్థికంగా బలపడేందుకు ఈ ప్రాజెక్టు ఎంతో కీలకమైనది అని ఎందరో రైతుల త్యాగఫలం సీతారామ ప్రాజెక్ట్ ఎంతో వేగవంతంగా నడిచే ప్రాజెక్టుకు రైతులు భూములు ఇచ్చినా ఫలితం రాకపోవటం ఎంతో నిరాశగా ఎదురుచూస్తున్నారు. అధికారుల చుట్టూ తిరిగినా ఫలితం లేకపోవడంతో నిరుత్సాహానికి గురయ్యారు. నమ్ముకున్న పొలం పోయింది, పరిహారం రాలేదు దిక్కుతోచని స్థితిలో యథాలకుంట రైతుల దయనీయ స్థితి. మండల పరిధిలోని యాతాలకుంట గ్రామంలో సుమారు 20 మంది రైతులకు పరిహారం అందక కొన్ని సంవత్సరాలనుంచి ఇబ్బంది పడుతున్నారు. సర్వేలన్నీ అయిపోయి మొక్కలకు, బోర్లకు పరిహారం ఇచ్చారు కానీ భూమికి మాత్రం పరిహారం ఇవ్వలేదు అంటున్నారు. సుమారు 20 మంది రైతులకు 4.70 కోట్లు పరిహారం రావాల్సి ఉంది. ఈ ప్రాజెక్టు 2019 సర్వే జరిగింది మొదటి టోకెన్ గా రు ..5 కోట్లు విడుదల చేశారు, రెండవ టోకెన్ గా మరో రూ..5 కోట్లు విడుదల చేయగా, మూడో విడత టోకెన్ 4.70 కోట్లు విడుదల చేయాల్సి వుంది, కానీ ఇంతవరకు విడుదల చేయకపోవడం రైతులు ఆవేదన చెందుతున్నారు. ఆ గ్రామంలో సీతారామ ప్రాజెక్టు గురించి కోర్టు కేసులు మాత్రం 4 లేదా 5 మాత్రమే ఉన్నాయని, ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు వాటిని పక్కనపెట్టి మిగిలిన వారికి పరిహారం ఇస్తే సంతోషపడతామని అంటున్నారు. ఈ విషయాన్ని మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు, సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ పరిశీలించి త్వరగా పరిహారం అందేలా చూడాలని వారు కోరినారు. ఆవేదన వ్యక్తం చేసిన వారిలో రైతులు తుర్సా భానుచందర్, గడిపర్తి వెంకటేశ్వరరావు, వలసపల్లి రమేష్, బాల శ్రీనివాసరావు, జెర్రీపోతుల పిచ్చయ్య, వలసపల్లి నాగేశ్వరరావు తదితరులు వున్నారు.

యాచకులకు ఆహార పొట్లాల అందచేత.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),జూలై 31,భద్రాచలం లోని చేతనా మీ సేవా నిర్వహకులు భూక్యా రంజిత్ నాయక్ పుట్టిన రోజును పురస్కరించుకొని ఆయన మిత్ర బృందం బుధవారం యాచకులకు ఆహార పొట్లాలను అందచేశారు. వీటిని గిరిజన, మహిళా సంఘ నాయకులు పూనెం కృష్ణ, సీతామహాలక్ష్మీ చేతుల మీదుగా అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....మీ సేవా ద్వారా అందరికీ ప్రభుత్వ సేవలను అందించే రంజిత్ పరోపకారంలోను ముందుండటం అభినందనీయమని అన్నారు. అనాథలకు, విపత్కర స్థితిలో ఉన్న పలువురిని ఆయన ఆర్థిక సాయం అందచేసిన ఘటనలు ఉన్నాయని అన్నారు. ఇటువంటి మంచి వ్యక్తి మరెందరికో సాయం చేయాలని కోరుకుటుంనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గురజాల వెంకటేశ్వర్లు, రంజిత్ నాయక్, ఆసన్ మిథేన్ తదితరులు పాల్గొన్నారు.

ఫ్లడ్ కంట్రోల్ రూమ్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

CONTROL ROOM
08743 - 232444
7981219425
Sub Collector's Office,Bhadrachalam
08744 - 241950
9392919743
Collector's Office, IDOC Palvancha
7995268352
ITDA, Bhadrachalam

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),జూలై 31,బుధవారం ఐ డి ఓ సి కార్యాలయంలో ఏర్పాటు చేసిన గోదావరి వరదల కంట్రోల్ రూమ్ జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన కంట్రోల్ రూమ్ లో నిర్వహిస్తున్న సేవలు గురించి అక్కడున్న సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంట్రోల్ రూమ్ ద్వారా వరద ప్రవాహం కి సంబంధించిన పూర్తి వివరాలు ప్రజలకు తెలియజేస్తూ వారిని అప్రమత్తం చేయాలని సూచించారు. కంట్రోల్ రూమ్ కు వచ్చిన ప్రతి ఒక్క ఫిర్యాదు పై తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

సీఎం రేవంత్ రెడ్డి నీ కలిసిన డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్.

సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ బుధవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.

చలో భద్రాద్రి కొత్తగూడెం ఆగస్టు 9న సేవాలాల్ సేన జిల్లా సదస్సును జయప్రదం చేయండి

- **సేవాలాల్ సేన రాష్ట్ర కోకన్వీనర్ బాణావత్ హుస్సేన్ నాయక్**

సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి జులై 31,బుధవారం టేకులపల్లి మండల కేంద్రంలో సేవాలాల్ సేన జిల్లా సదస్సు కరపత్రాలను బేతంపూడి సొసైటీ చైర్మన్ లక్కినేని సురేందర్ చేతులమీందగా ఆవిష్కరించడం జరిగింది, ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన రాష్ట్ర కో కన్వీనర్ బానోతు హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ ప్రపంచ ఆదివాసి గిరిజన దినోత్సవం పురస్కరించుకొని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నందు జిల్లా స్థాయి సదస్సు జయప్రదం చేయాలని టేకులపల్లి మండలంలో కరపత్రాలు విడుదల చేయడం జరిగింది, జిల్లా నాయకులు జిల్లా కన్వీనర్ హరి నాయక్ కొకన్వీనర్ శివ నాయక్ రైతు సేన కన్వీనర్ రాందాస్ నాయక్ కృష్ణ నాయక్ జరపల లచ్చు నాయక్ రాము నాయక్ వంశీ నాయక్ టేకులపల్లి మండల అధ్యక్షుడు భూక్య దేవ్ సింగ్ నాయక్ ప్రధాన కార్యదర్శి రాజు నాయక్ మల్చూర్ నాయక్ బాలకృష్ణ నాయక్ సాయి నాయక్ విజయ్ నాయక్ ఇస్తారి నాయక్ తదితరులు పాల్గొన్నారు

శ్రీ పబ్బు సుధాకర్ సార్ కు ఘనంగా పదవి విరమణ మహోత్సవ సన్మాన కార్యక్రమం

- **పాల్గొన్న ముఖ్య అతిథులు సీనియర్ జర్నలిస్టు అఖిల్ పాషా.**

సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూలై 31.
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ఆరూరు గ్రామము నందు స్కూల్ అసిస్టెంట్ గా సోషల్ స్టడీ బోధించే ఉపాధ్యాయులు జెడ్పిహెచ్ఎస్.

ఆరూరు పాఠశాలలో విశిష్ట సేవలు అందించిన శ్రీ పబ్బు సుధాకర్ గౌడ్. రాజ్యలక్ష్మి గారి పదవి విరమణ సన్మాన మహోత్సవం అంగరంగ వైభవంగా తోటి ఉపాధ్యాయులచే విద్యార్థులు విద్యార్థులచ్చే మండల నాయకులు ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమానికి హాజరై ఆయనకు శాలువాతో సన్మానం చేసి ఘనంగా వీడ్కోలు శుభాకాంక్షలు తెలిపినారు.

ఆయన గత 35 సంవత్సరాల ఉపాధ్యాయ వృత్తినే దైవంగా భావించి విధి నిర్వహణలో ఆలు పెరుగకుండా అంకితభావంతో క్రమశిక్షణతో పనిచేసి అందరి మన్ననాలను పొందినారు అని ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి వచ్చిన పెద్దలు మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో ఆరుగురు పాఠశాల హెడ్ మాస్టారు ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు స్కూలు సిబ్బంది పి ఆర్ టి యు. మెంబర్స్ ఉపాధ్యాయ సిబ్బంది మండల నాయకులు జిల్లా నాయకులు బంధుమిత్రులు అధిక సంఖ్యలో పాల్గొని ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించినారు.

ఫోక్సో కేసులో ముగ్గురికి జీవిత ఖైదు.

న్యాయ సమాచార సేవాకేంద్రం
e-COURTS
జిల్లాకోర్టు భవనముల సముదాయము

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్), జూలై 31, ఫోక్సో కేసులో ముగ్గురు జీవిత ఖైదు విధిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి (ఎఫ్ఎసి - మొదటి అదనపు జిల్లా జడ్జి, ఎన్ డి పి ఎస్ స్పెషల్ జడ్జ్) పాటిల్ వసంత్ బుధవారం తీర్పు చెప్పారు.

కేసు వివరాలు ఇలా..... 8వ తరగతి చదువుతున్న మైనర్ అమ్మాయి కిరాణా షాప్ లో వెళ్లి వస్తువులు కొనుక్కొని తిరిగి వస్తుండగా రోడ్డు పై ఒక వ్యక్తి బైక్ పైన కూర్చొని మణుగూరు పక్కన ఉన్న అడవిలోకి తీసుకొని వెళ్లి ముగ్గురు కలిసి మానభంగం చేసినారని మణుగూరు అశోక్ నగర్ కాలికి కాలనీకి చెందిన దేగల యశ్వంత్, నిట్ట ప్రశాంత్ , సిద్ధి నరేష్ అను వారి పేర్లను తెలుసుకొని మణుగూరు పోలీసు వారికి 2019- 03-25 న ఫిర్యాదు చేయగా అప్పటి సర్కిల్ ఇన్స్పెక్టర్ వై. రమేష్ బాబు కేసు నమోదు చేసుకున్నారు. దర్యాప్తులో భాగంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆర్.భాను ప్రకాష్, అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు డాక్టర్ శబరీష్ దర్యాప్తు అనంతరం కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశారు. కోర్టులో 17 మంది సాక్షులను విచారించిన అనంతరము కేసు పూర్వాపరాలు పరిశీలించి ముగ్గురు నేరం చేశారని కోర్టు భావించి ముగ్గురికి జీవిత ఖైదు మరియు ఒక్కొక్కరికి 2000/- రూపాయల చొప్పున జరిమానా విధిస్తూ, మైనర్ అమ్మాయికి ఐదు లక్షల రూపాయలు ను జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ద్వారా ఫిక్స్ డిపాజిట్ చేయాలని జడ్జి తీర్పు చెప్పారు. ప్రాసెక్యూషన్ తరపున స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రావి విజయకుమార్ నిర్వహించారు. కోర్టు డ్యూటీ ఆఫీసర్ మణుగూరు పిసి ఎం అశోక్, కోర్టులైజాన్ ఆఫీసర్ ఎస్ కే ఏ ఘని లు సహకరించారు అని తెలిపారు.

మణుగూరు ఏరియా పత్రికా ప్రకటన జి దేవదాస్ శేష జీవితం సుఖమయం కావాలి.

- **జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్.**

పదవి విరమణ శుభాకాంక్షలు
జి.యం.ఆఫీస్ స్టాఫ్ మణుగూరు

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),జూలై 31,సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలోని జనరల్ మేనేజర్ కార్యాలయంలోని సివిల్ విభాగంలో జూనియర్ ఇంజినీర్ గా విధులు నిర్వర్తిస్తున్న జి దేవదాస్ తమ పదవి కాలం పూర్తి చేసుకొని పదవి విరమణ చేస్తున్న సందర్భంగా బుధవారం జనరల్ మేనేజర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఘనంగా సన్మానించారు

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ మాట్లాడుతూ.. మణుగూరు ఏరియా లోని సివిల్ విభాగంలో జూనియర్ ఇంజనీర్ గా జి దేవదాస్ విధులు నిర్వహించినారు. 35 సంవత్సరాల సుదీర్ఘ కాలం విధులు నిర్వహించి నప్పటికి ఎలాంటి రిమార్క్ లేకపోవడం జి దేవదాస్ ప్రత్యేకత. పని పట్ల ఎంతో నిబద్ధత చూపుతూ, వృత్తికి న్యాయం చేశారు. వారి సతీమణి జి. రమాదేవితో ఎంతో ఆన్యోనత జీవితాన్ని గడుపుతున్నారు. వ్యక్తిగతంగాను వీధి నిర్వాహణ లోను ఎంతో సౌమ్యులుగా, ఆత్మీయులుగా పేరు పొందిన జి దేవదాస్ శేష జీవితం సంపూర్ణంగా, సుఖమయంగా కొనసాగాలని అందుకు భగవంతుడు వారికి ఆరోగ్యం ధీర్ఘాయుషు ప్రసాదించాలని జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ ఆకాంక్షిస్తూ దంపతులిద్దరిని ఘనంగా సన్మానించారు.

అనంతరం ఆయా డిపార్ట్మెంట్ల అధికారులు, వివిధ కార్మిక సంఘాల నాయకులు, జిఎం కార్యాలయ వివిధ విభాగాల మినిస్ట్రియల్ స్టాఫ్, ఇతర ఉద్యోగులు, జి దేవదాస్ కుటుంబ సభ్యులు, తదితరులు జి దేవదాస్ దంపతులను పూల మాలలతో, శాలువాలతో ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా జి దేవదాస్ సర్వీస్ లో తనకు అన్నీ విధాలా సహాయ సహకారాలు అందించిన అధికారులకు, సహోద్యోగులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ.. తనకు జరిగిన ఆత్మీయ సత్కారానికి పేరు పేరున ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం డి శ్యామ్ సుందర్, ఏజిఎం (సివిల్) డి వెంకటేశ్వర్లు, డిజిఎం (పర్సనల్) ఎస్ రమేష్, డిజిఎం(ఐఈడి) కే వెంకట్ రావు, డిజిఎం (పర్చేస్) శ్రీనివాస మూర్తి, డిజిఎం (ఫైనాన్స్) అనురాధ, ఏరియా సెక్యూరిటీ అధికారి ఎండి అబ్దుల్ షబ్బీరుద్దీన్, ఈఈ (సివిల్) డివిఎస్ఎన్ ప్రవీణ్ , ఇతర అధికారులు, సీనియర్ పర్సనల్ అధికారి సింగు శ్రీనివాస్ , జి ఎం (పి ఎ) రాంబాబు, సివిల్ డిపార్ట్మెంట్ సిబ్బంది, జిఎం కార్యాలయ మినిస్ట్రియల్ స్టాఫ్, సన్మాన గ్రహీతల కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఎస్పీ వద్దనుండి ప్రశంశాపత్రం గంగవరం ఎస్సై

పలమనేర్ నియోజకవర్గం, గంగవరం మండలం, జూలై 31, సి కె న్యూస్:గంగవరం మండల పరిధిలో సంచలనమైన పందుల దొంగతనం అందరికీ తెలిసిందే. ఈ కేసులో గంగవరం ఎస్సై చిన్న గోవిందు చాకచక్యంగా పందుల దొంగలను పట్టుకోవడమే కాక, 9.25 లక్షలు విలువ చేసే దొంగిలించబడిన పందులను రికవరీ చేసి, మూడు కేసులతో సంబంధం ఉన్న ఐదు మంది ముద్దాయిలను అరెస్ట్ చేసి, చిత్తూరు జిల్లా ఎస్పీ మణి చందోల్ దగ్గర నుండి ప్రశంసా పత్రం అందుకున్నారు

ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థి ఆత్మహత్యాయత్నం.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,జూలై 31, భద్రాచలం పట్టణంలోని చర్ల రోడ్డు నందు గల తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల , కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం బైపిసి గ్రూప్ చదువుతున్న గుండు ఆశ్రిత అనే విద్యార్థి ఆత్మహత్యాయత్నం. తోటి విద్యార్థులు చూసి కాలేజీ అధ్యాపకులకు చెప్పడంతో చికిత్స నిమిత్తం భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలింపు.. ఆత్మహత్యాయత్నాన్ని గల పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

వెస్ట్ బెంగాల్ .వలస కూలి అనారోగ్యంతో మృతి

సీ కే న్యూస్ చేగుంట జులై 31 రిపోటర్ (కొండి శ్రీనివాస్)వెస్ట్ బెంగాల్ రాష్ట్రం కు చెందిన సంతురాయి తండ్రి రతన్ రాయ్ వయసు 43 సంవత్సరాలు కులము దూలే వృత్తి కూలి పని . సుమారు పది రోజుల క్రితం వెస్ట్ బెంగాల్ నుండి కూలి పనులు చేయడానికి ఉల్లి తిమ్మాయిపల్లి వచ్చి కుమ్మరి శ్రీను ఇంటిలో కిరాయికి ఉంటూ కూలి పనులు చేసుకుంటూ ఉండగా తేది 31/07/2024 నాడు తెల్లవారు జామున 04:30 గంటల సమయంలో ఏదో అనారోగ్యం చేత చనిపోయినడు భార్య మానస ఫిర్యాదు మేరకు చేగుంట యస్ ఐ గారు కేసు నమోదు చేసుకొనిదర్యాప్తు ప్రారంభించినాడు

చేగుంట పోలీస్ స్టేషన్ ను. అకస్మక తనిఖీ చేసిన సూపరెండేట్SP

CRIME CHART PART II
POLICE STATION CHEGUNTA

సి కె న్యూస్ చేగుంట జూలై 31 రిటర్టర్ (కొండి శ్రీనివాస్)ఈరోజు తేదీ 31-07-2024 నాడు సాయంత్రం సమయంలో గౌరవనీయులైన మెదక్ జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ (%బ్రా%) ఉదయ్ కుమార్ రెడ్డి %బ్రూ% గారు చేగుంట పోలీస్ స్టేషన్ వచ్చి ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులను పరిశీలించి ఫిర్యాదు చేయడానికి వచ్చిన ప్రజలతో మర్యాదపూర్వకంగా మాట్లాడవలసిందిగా సూచనలు చేసి వెళ్ళినారు

ఆదర్శ ఉపాధ్యాయుడు

సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.మండల పరిధిలోని కిష్టారం గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడి గా విధులు నిర్వహిస్తున్న కొండా ప్రభుదాసు తమ వద్ద విద్యను అభ్యసిస్తున్న 55 మంది విద్యార్థినీ విద్యార్థులకు తమ సొంత ఖర్చులతో సుమారు ఎనిమిది వేల రూపాయలతో 2024-2025 విద్యా సంవత్సరానికి సరిపడా వ్రాత పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ విద్యార్థుల కుటుంబాల స్థితిగతులు తనకు తెలుసునని తమకు ఈ విధంగా సహాయపడటం సంతోషాన్నిస్తుందని అన్నారు. తమ విద్యార్థులకు సహాయపడే విషయంలో వెనకాడబోనని గతంలో కూడా ఇలాంటి సహాయక కార్యక్రమాలు ఎన్నో చేపట్టానని సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.ఏ.పి.సి చైర్మన్ నరుకుళ్ళ. విజయ కుమారి, సహోపాధ్యాయులు యం. శ్రీలత, కె.అశోక్ చక్రవర్తి పాల్గొన్నారు.

. ఘనంగా అరూర్ మాజీ సర్పంచు .

కీ.శే తుమ్మల నర్సయ్య గారి ప్రథమ వర్ధంతి.

ప్రథమ వర్ధంతి
2024/7/31 14:27

సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూలై 31. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని నరసయ్య గూడెం కీర్తిశేషులు తుమ్మల నరసయ్యగారి ప్రథమ వర్ధంతి సందర్భంగా తుమ్మల నరసయ్య సేవా సమితి అరూర్ సభ్యులు వారి యొక్క చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన యొక్క ఆత్మ శాంతి కలగాలని దేవుణ్ణి కోరుకుంటూ తుమ్మల నరసయ్య సేవాసమితి అరుర్ సభ్యులు కోరుకున్నారు .

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు జిల్లా నాయకులు మండల నాయకులు గ్రామ నాయకులు ప్రతి ఒక్క గ్రామం నుంచి వచ్చిన ప్రజలు కార్యకర్తలు మరియు వివిధ మండల పార్టీ నాయకులు జిల్లా పార్టీ నాయకులు రాష్ట్ర పార్టీ నాయకులు అఖిలపక్ష నాయకులు వివిధ గ్రామాల నుంచి వచ్చిన గ్రామ పెద్దలు మహిళలు యువకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పార్వతమ్మ చిత్రపటానికి నివాళు లర్పించిన మాజీ ఎమ్మెల్యే

కొల్లాపూర్ నియోజక వర్గ బీఆర్ఎస్ మాజీ శాసనసభ్యులు భీరం హర్షవర్ధన్ రెడ్డి



సీకే న్యూస్ ప్రతినిధి, పెంట్లవెల్లి:
పెంట్లవెల్లి మండలం జటప్రోలు గ్రామంలో హవల్దార్ పార్వతమ్మ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న కొల్లాపూర్ నియోజక వర్గ మాజీ శాసనసభ్యులు బుధవారం జటప్రోలు గ్రామంలోని వారి స్వగృహం నందు ఆమె దశ దిన కార్యక్రమంలో పాల్గొని ఆమె చిత్రపటానికి పూలతో నివాళు లర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ వారి కుటుంబ సభ్యులకు మనో ధైర్యం కల్పించారు అనంతరం ఆయన గ్రామంలోని అంబేద్కర్ కూడలిలో గ్రామ బీఆర్ఎస్ కార్యకర్తలతో గ్రామం యొక్క సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది అలాగే గ్రామ కార్యకర్తలతో సరదాగా "టీ" తాగుతూ వారితో కాసేపు ముచ్చటించారు ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ ఎస్కె ఖాజ, మండల మాజీ ఎంపీపీ ఉమామహేశ్వరి రాజేష్, మండల అధ్యక్షుడు పోతుల వెంకటేశ్వర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు గ్రామ బీఆర్ఎస్ కార్యకర్తలు యువకులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు

ఫోటో గ్రాఫర్ లను పరామర్శించిన కట్ట శ్రీనివాస్ ముదిరాజ్

సీకే న్యూస్ ప్రతినిధి, కొల్లాపూర్: తెలంగాణ రాష్ట్ర ఫోటో, వీడియో గ్రాఫర్ సంక్షేమ సంఘం లైఫ్ మెంబర్ కట్ట శ్రీనివాస్ ముదిరాజ్ కొల్లాపూర్ పట్టణ మరియు మున్సిపల్ టౌన్ కు చెందిన మదీనా ఫోటో స్టూడియో కుమారుడు మరియు మారుతి ఫోటో స్టూడియో అధినేత సురేష్ గౌడ్ ని పరామర్శించిన ఫోటో వీడియో గ్రాఫర్ యూనియన్ సభ్యులు కట్ట శ్రీనివాస్ ముదిరాజ్ ఇటీవల వారు హైదరాబాద్ లో ట్రీట్మెంట్ చేయించుకుని మంగళవారం కొల్లాపూర్ లోని వారి స్వగృహానికి రావడం జరిగింది విషయం తెలుసుకున్న కట్ట శ్రీనివాస్ ముదిరాజ్ మేరాజ్ కుమారుని మరియు మారుతి ఫోటో స్టూడియో అధినేత సురేష్ గౌడ్ ఫోటో, వీడియో గ్రాఫర్ యూనియన్ తరపున పరామర్శించి వారి ఆరోగ్య స్థితిని ఆయన అడిగి తెలుసుకున్నారు ఈ సంధ్బంగా తెలంగాణ స్టేట్ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ సంక్షేమ సంఘం లైఫ్ నెంబర్ కట్ట శ్రీనివాస్ ముదిరాజ్ రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రమాదవశాత్తు మరణించిన ఫోటో గ్రాఫర్ కుటుంబాలకు 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం (ప్రమాద భీమా) అందించాలని మరియు ప్రమాదవశాత్తు గాయపడిన వారికి 3 లక్షల ఆర్థిక సహాయం అందించి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండు చేస్తూ ఫోటో వీడియో గ్రాఫర్ లు చిత్త శుద్ధితో వారి కుటుంబాలను తోచిన సహాయంతో ఆదుకోవాలని ఆయన తెలిపారు అదేవిధంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం కుల వృత్తులకు ఉచిత కరెంటు అందించిన విధంగా ఫోటో గ్రాఫర్ లకు ఉచిత విద్యుత్తు అందించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ తాలూకా ప్రెసిడెంట్ షబ్బీర్ మరియు సీనియర్ ఫోటో గ్రఫర్స్ తదితరులు పాల్గొన్నారు

టీ జే యూ జిల్లా కార్యదర్శి రహమాన్ కి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన ఆత్మకూరు మండల టీ జే యూ నేతలు

సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా కార్యదర్శి రహమాన్ పుట్టిన రోజు వేడుకలు భువనగిరి పట్టణ కేంద్రంలోని ఎస్ వి హెూటల్ లో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు . ఆత్మకూరు మండల టీ జే యూ మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు , టీ జే యూ మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మల్లేష్ , టీ జే యూ మండల గౌరవ సలహాదారులు గుర్రాల నాగరాజు తదితరులు శాలువతో టీ జే యూ జిల్లా కార్యదర్శి రహమాన్ శాలువతో సన్మానించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు .

నారీ శక్తి అవార్డు గ్రహీత చంద్రకళ రెడ్డిని సన్మానించిన టీ జే యూ ఆత్మకూరు మండల నాయకులు

కంది చంద్రకళ వెంకట్‌రాంరెడ్డి గారికి
ఆత్మీయ సన్మాన సభ
యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ

సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ : భువనగిరి పట్టణ కేంద్రంలోని ఎస్ వి హెూటల్ లో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ అభినందన సన్మాన సభ కార్యక్రమానికి టీ జే యూ ఆత్మకూరు మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు , మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మల్లేష్ , మండల గౌరవ సలహాదారులు గుర్రాల నాగరాజు తదితరులు హాజరై నారీ శక్తి అవార్డు గ్రహీత , కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ చైర్మన్ , తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ మహిళా విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి కంది చంద్రకళ వెంకట్ రాంరెడ్డి ని శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు . ఈ సందర్భంగా టీ జే యూ మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు మాట్లాడుతూ నారీ శక్తి అవార్డు గ్రహీత కంది చంద్రకళ వెంకట్ రాంరెడ్డి కి ఆత్మకూరు మండల టీ జే యూ తరుపున శుభాకాంక్షలు తెలిపారు . జిల్లాలోని మహిళా లోకానికి కంది చంద్రకళ రెడ్డి ఒక ఆదర్శం అని అన్నారు . కంది చంద్రకళ రెడ్డి దంపతులు ఇలాగే వారి సేవలు పేద ప్రజలకు నిరంతరం అందించాలని కోరారు .

పదవీ విరమణ పొందిన ఇద్దరు ఎస్సైలను ఘనంగా సత్కరించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),జూలై 31,పోలీస్ శాఖలో విధులు నిర్వర్తిస్తూ పదవీ విరమణ పొందిన ఎస్సైలు ఖాజా నసీరుద్దీన్ మరియు శ్రీనివాసరావు ను బుధవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తన కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. కొత్తగూడెం 3 టౌన్ పోలీస్ స్టేషన్ నందు ఎస్ఐగా విధులు నిర్వర్తిస్తున్న ఖాజా నజీరుద్దీన్ మరియు జిల్లా షీ టీం నందు ఎస్సైగా విధులు నిర్వర్తిస్తున్న శ్రీనివాసరావు ఈ రోజుతో పోలీసు శాఖలో తమ సర్వీస్ ను ముగించుకొని పదవీ విరమణ పొందారు. గత 40 సంవత్సరాలుగా క్రమ శిక్షణతో పోలీస్ శాఖలో పనిచేస్తూ ప్రజలకు సేవలు అందించిన ఈ ఇద్దరు అధికారులను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. పదవీ విరమణ అనంతరం ప్రభుత్వం నుంచి వారికి చెందాల్సిన అన్ని రకాల ప్రతి ఫలాలను త్వరితగతిన అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులకు సూచించారు. అనంతరం పదవీ విరమణ పొందిన పోలీసు అధికారుల కుటుంబ సభ్యులకు వివరాలను అడిగి తెలుసుకున్నారు.తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా గడపాలని తెలిపారు. భవిష్యత్తులో ఏ విధమైన సహాయం కావాలన్నా వెంటనే తమను సంప్రదించాలని వారికి తెలియజేశారు. పదవీ విరమణ పొందిన ఇద్దరు అధికారులు పోలీసు శాఖలో తమ అనుభవాలను ఎస్పీ తో పంచుకున్నారు.

అనంతరం జిల్లా పోలీసు శాఖలో వారు అందించిన సేవలకు గాను ఎస్పీ వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు.

ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పీ అంకిత్ కుమార్ సంక్వర్, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు,జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు శ్రీనివాసరావు,షీ టీం ఎస్సై రమాదేవి మరియు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉచిత పాఠ్య పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కూటమి నాయకులు.

పోలవరం సీ కే న్యూస్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ పోలవరం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఇంటర్ ప్రథమ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జారీచేసిన ఉచిత పాఠ్యపుస్తకాలను పోలవరం జనసేన మండల అధ్యక్షుడు గునపర్తి చిన్ని, సీనియర్ నాయకులు కొణతాల ప్రసాద్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు

మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థుల కోసం అందిస్తున్న అన్ని సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని , విద్యార్థులు ఉన్నత విద్య శిఖరాలను అధిరోహించాలని కోరారు. ప్రభుత్వ కళాశాలలు కూడ ప్రైవేటు కళాశాలలకు ధీటుగా విద్యబోధన నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. విద్యార్థులందరికి నోట్ పుస్తకాలు పంపిణీ చేసి ఉజ్వల భవిష్యత్తుకు చేరుకోవాలని ఆకాంక్షించారు.

ప్రవేట్ కళాశాలలకు దీటుగా నాణ్యమైన విద్య అందిస్తు న్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థు లు చేరాలని కోరారు. ప్రతి దినము విద్యార్థులు కళాశాలకు హాజరుకావాలని అన్నా రు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, పసుపులేటి అనిల్, చెంచాని, ప్రసాద్, అశోక్, రాంప్రసాద్, సిద్ధన రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

కోట కలిదిండిగంగానమ్మ అమ్మవారికి ఆషాడ సారె

కలిదిండి, సీ కే న్యూస్ కోట కలిదిండి గంగానమ్మ అమ్మవారికి మహిళలు సారె సమర్పించారు.ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం కలిదిండి పంచాయితీ కోట కలిదిండి గ్రామంలో కొలువై ఉన్నశ్రీ శ్రీ శ్రీ గంగానమ్మ అమ్మవారికి బుధవారం మహిళలు ఘనంగా ఆషాడం సారె సమర్పించారు. మేళా తాళాలలు, డప్పులు వాయిద్యాలు మధ్య మహిళలు బిందెలతో, నైవేద్యం పాత్రలతో, పాదయాత్ర ద్వారా శ్రీశ్రీశ్రీ గంగానమ్మ అమ్మవారికి పసుపు, కుంకుమ, చీరలు, పొంగలి, వివిధ రకాల తీపి పదార్థాలని సమర్పించారు. ఆలయం వద్ద పురోహితులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలుఅందజేశారు.వర్షాలు బాగా కురవాలని, పంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలు ఆరోగ్యంతో జీవించాలని కోరుతూ మహిళలు అమ్మవార్లకి సారెసమర్పించి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కలిదిండి సొసైటీ మాజీ అధ్యక్షుడు వడుపు రామారావు, పోతురాజు లక్ష్మణ్, మహిళలు,గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

చలో అసెంబ్లీ

తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్నం భోజన పథకం వర్కర్స్ యూనియన్.

చలో హైదరా
రూ.10,000

సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.బుధవారం తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్నం భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో చలో అసెంబ్లీ కార్యక్రమాలు సందర్భంగా మధ్యాహ్నం భోజనం పథకం వర్కర్స్ వేలాది మందిని పోలీసులు అరెస్ట్ చేయడం జరిగింది .ఈ అక్రమ అరెస్టులనుసి ఏఐటియుసి రాష్ట్ర కమిటీ సభ్యులు నిమ్మటూరు రామకృష్ణ తీవ్రంగా ఖండించారు మధ్యాహ్నం భోజన కార్మికులు గత ఎనిమిది నెలలుగా కోడిగుడ్ల బిల్లులు మెనూ బిల్లులు రాక అల్పాహారం బిల్లులు కూడా రాకపోవటం వలన అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న 2000 వేతనం కూడా గత గత ఎనిమిది నెలలుగా పెండింగ్ ఉండటం వలన మధ్యాహ్నం భోజన కార్మికులు విధులేని పరిస్థితిలో చలో అసెంబ్లీ కార్యక్రమంలో పాల్గొనడం కోసం హైదరాబాద్ రావడం జరిగింది అక్రమంగా అరెస్టు చేసి నిబంధించడం రామకృష్ణ తీవ్రంగా ఖండించారు .

ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా వ్యవసాయ కార్మిక సంగం జిల్లా కార్యవర్గ తడక మల్లయోబు ఏఐటియుసి జిల్లా కమిటీ సభ్యులు తెల్లగారపు రామారావు కర్నాటి బసవయ్య మధ్యాహ్నం భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు కుంటా వెంకమ్మ మహాదేవ లక్ష్మి జక్కంపూడి వెంకటలక్ష్మి ఎస్.కె రెహమాన్ స బొమ్మల సుజాత తాళ్లూరి లక్ష్మి వెంకటమ్మ విమల మరియమ్మరాజ్యలక్ష్మి జి లూథియా సునీత సత్యవతి కనకదుర్గ కృష్ణవేణి సీతమ్మ సక్కుభాయ్ సక్కుబాయి శ్రీలక్ష్మి చిట్టెమ్మ తదితరులు పాల్గొన్నారు.

CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

బీరు తాగే వారిని ఎక్కువుగా దోమలు కుడతాయట..

:దోమకాటుకు సైన్స్ కు సంబంధం ఉందని మీకు తెలుసా.? డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా వంటి ప్రమాదకరమైన వ్యాధులను వ్యాప్తి చేస్తే దోమలను ఎవరిని పడితే వారికి కుట్టవు. ఒక దోమ మనల్ని కుడుతుంది అంటే అందుకు ఒక రీజన్ ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. అమెరికాలో చేసిన ఓ సర్వేలో బీరు తాగే వారు ఎక్కువుగా దోమకాటుకు బాధపడతారని తేలింది. దోమ .. ఈ పేరు వింటేనే జనాలు భయపడతారు. ఇది కాటేసిందంటే ఎంత ప్రమాదమో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. మరీ ముఖ్యంగా దోమకాటు వల్ల వచ్చే డెంగ్యూ మనిషిని కొన్ని సందర్భాల్లో మరణానికి కూడా చేరు వేసే సంఘటనలు ఉన్నాయి. అందుకే దోమ కాటుకు గురి కాకుండా ఎన్నో రకాల జాగ్రత్తలు తీసుకుంటుంటారు. కాయిల్స్ మొదలు లిక్విడ్స్ వరకు దోమలను తరిమికొట్టేందుకు ఉపయోగిస్తుంటారు. అయితే ఓ అధ్యయనంలో ఓ ఆసక్తికర విషయం వెలుగులోకి వచ్చింది. బీరు సేవించే వారిని దోమలు ఎక్కువగా కుట్టే అవకాశం ఉందని తేలింది. అమెరికాలోని న్యూ మెక్సికో స్టేట్ యూనివర్శిటీలోని పబ్లిక్ హెల్త్ ప్రొఫెసర్ డాక్టర్ జగదీష్ ఖుబ్‌చందానీ చేసిన సర్వేలో తేలింది. దోమలు మనుషుల వైపు ఆకర్షితులవడానికి చాలా కారణాలున్నాయన్నారు. ముఖ్యంగా శరీర వాసన, చర్మం ఉష్ణోగ్రతతో పాటు శరీరం నుంచి విడుదలయ్యే కార్బన్ డయాక్సైడ్, ఆల్కహాల్ కూడా కారణమవుతుందని తెలిపారు.మొత్తం 3 వేల 500 కంటే ఎక్కువ జాతుల దోమలు ఉన్నాయి. అయితే మనిషిని కేవలం ఆడ దోమ మాత్రమే కుడుతుంది. దీనికి కారణం ఆడ దోమలకు వాటి గుడ్లకు ప్రోటీన్ అవసరం ఉంటుంది. మనిషి రక్తం నుంచి దోమలకు ఈ ప్రోటీన్ లభిస్తుంది. ఇక ఏ బ్లడ్ గ్రూప్ ఉన్న వారిని దోమలు తక్కువగా కుడుతాయని పలు అధ్యయనాల్లో తేలింది. అలాగే ఓ బ్లెడ్ గ్రూప్ ఉన్న వారిని ఎక్కువగా కుడుతాయి. అంతేకాకుండా బీరు తాగే వారికి కూడా దోమలు ఎక్కువగా కుడుతాయని తాజా అధ్యయనంలో తేలింది. ఇదండీ దోమ కుట్టడం వెనకాల ఉన్నఅసలు అర్థం.

స్కూల్ పిల్లలకు లంచ్ లో ఈ పదార్థాలు పెట్టొద్దట..

ఇన్ స్టంట్ నూడుల్స్ తో అనారోగ్య సమస్యలు

స్వీట్లు, ఫ్రై చేసిన పదార్థాలను దూరం పెట్టాల్సిందే

తాజా పండ్లు, కూరగాయలకు లంచ్ బాక్సులో చోటివ్వాలి

పిల్లల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని సిద్ధం చేయాలంటున్న నిపుణులు

వేసవి సెలవులు ముగిశాయి.. స్కూళ్లు తెరుచుకుని పదిహేను రోజులు కావొస్తున్నా ఇప్పుడిప్పుడే క్లాస్ రూంలు నిండుగా కనిపిస్తున్నాయి. భుజాన బ్యాగు, చేతిలో లంచ్ బాస్కెట్లతో పిల్లలు స్కూళ్లకు వెళుతున్నారు. మరి ఆ లంచ్ బాక్సుల్లో ఏం పెడుతున్నారు.. పిల్లలకు ఇష్టమనో లేక వంటింట్లో హడావుడి వల్లో ఫాస్ట్ ఫుడ్ పెడితే మాత్రం పిల్లలను చేజేతులా అనారోగ్యాల పాలు చేస్తున్నట్లేనని నిపుణులు హెచ్చరిస్తున్నారు. నూడుల్స్, స్వీట్లు, ఫ్రై చేసిన పదార్థాలు, రాత్రిపూట మిగిలిన ఆహారం వేడి చేసి పెట్టడం లాంటివి మీ పిల్లల ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయని అంటున్నారు. ఇన్ స్టంట్ నూడుల్స్ ను ఇష్టపడని పిల్లలు ఉండరనడంలో అతిశయోక్తి లేదు.. అయితే, మార్కెట్లో అందుబాటులో ఉన్న ఇన్ స్టంట్ నూడిల్స్ లో చాలావరకు కాలరీస్, ఫైబర్, సోడియం సహా పలు రకాల మైక్రోన్యూట్రియెంట్లు తక్కువ మోతాదులో ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. పైగా తరచూ నూడుల్స్ తినడం వల్ల గుండె, కిడ్నీలకు సంబంధించిన అనారోగ్యాల బారిన పడే ప్రమాదం ఉందంటున్నారు. ఇక నూనెలో బాగా ఫ్రై చేసిన ఆహార పదార్థాలు.. ఫ్రెంచ్ ఫ్రైస్, పొటాటో చిప్స్, ఫ్రైడ్ చికెన్ నగ్గెట్స్ వంటివి పొట్టలోని పేగుల పనితీరుపై చెడు ప్రభావం చూపుతాయట. వీటితో పిల్లలు లావయ్యే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. పిల్లల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని, వారికి అవసరమైన న్యూట్రిషన్ ఫుడ్ తో లంచ్ బాక్స్ సిద్ధం చేయాలని సూచిస్తున్నారు. పిల్లలు కోరుకునే రుచితో పాటు ఆరోగ్యకరమైన ఆహారం సమపాళ్లలో ఉండేలా చూసుకోవాలని అంటున్నారు. తాజా కూరగాయలు, పండ్లు, ప్రోటీన్లతో నిండిన శాండ్ విచ్, పాన్ కేకులు, ఇడ్లీలకు లంచ్ బాక్సుల్లో చోటివ్వాలని సలహా ఇస్తున్నారు.

మీ పిల్లలు ఊరికే కోపగించుకుంటున్నారా.. అయితే బీపీ కావచ్చు.. చెక్ చేయండి

ప్రపంచంలో అధిక రక్తపోటు సమస్య రోజురోజుకూ పెరిగిపోతోంది. ఇది ఇప్పుడు చిన్నారులకూ వ్యాప్తిస్తుండడం మరింత ఆందోళన కలిగిస్తోంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా 3% నుంచి 6% మంది పిల్లలు కౌమారదశలో అధిక రక్తపోటు వంటి సమస్యలు ఎదుర్కొంటున్నారు. మారుతున్న జీవనశైలి దీనికి ప్రధాన కారణంగా తెలుస్తోంది. అంతే కాకుండా స్థూలకాయం కారణంగా పిల్లలు, యుక్తవయస్కుల్లో చాలా సందర్భాలలో అధిక రక్తపోటు సమస్య కనిపిస్తోంది. 12 నుంచి 16 ఏళ్లలోపు పిల్లల్లో ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తోంది. అసాధారణ హృదయ స్పందన, తలనొప్పి, శ్వాస తీసుకోవడంలో సమస్యలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. ఒత్తిడితో కూడిన వాతావరణం, ఆహారంలో సమతుల్యత లోపించడం కూడా కారణమని, కాబట్టి క్రమశిక్షణతో కూడిన జీవితాన్ని గడపాలని అంటున్నారు.

కారణాలు

జీవనశైలిలో మార్పులు

ఊబకాయం, అధిక శరీర ద్రవ్యరాశి సూచిక లేదా %దీవీ×

ఒత్తిడితో కూడిన వాతావరణం, ఆహారంలో సమతుల్యత లేకపోవడం

పిజ్జా, బర్గర్లు, కూల్ డ్రింక్స్ (శీతల పానీయాలు) అధిక రక్తపోటును కలిగిస్తాయి

మొబైల్ వినియోగం టీనేజర్ల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోంది

కొందరిలో ఒత్తిడి వల్ల తాత్కాలికంగా వస్తుంది

కొన్ని అధిక రక్తపోటు అనేది బ్రెయిన్ స్ట్రోక్‌కి కూడా దారి తీస్తుందని వైద్యులు చెబుతున్నారు.

అధిక రక్తపోటును నివారించే మార్గాలు

ఆరోగ్యకరమైన జీవనశైలిని నిర్వహించడం

మెదడుకు అవసరమైన విశ్రాంతి ఇవ్వడం

అప్రమత్తంగా ఉండటం, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం

ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం

పిల్లలు యుక్తవయసులో తల్లిదండ్రుల పర్యవేక్షణలో ఉండడం

అసాధారణ హృదయ స్పందన రేటు, తలనొప్పి, శ్వాస సమస్యల కోసం వైద్యుడిని సంప్రదించాలి.

సమయానికి తినడం

ఆహారంలో కూరగాయలు చేర్చుకోవడం

ఎక్కువ ఉప్పును నివారించడం

ఈ ఐదు శరీర భాగాల్లో వాపు కనిపిస్తే దేనికి సంకేతమో తెలుసా...!

అప్పుడప్పుడు శరీర భాగాల్లో వాపు

తొడలు, పిక్కలు, మడమలు, చేతివేళ్లు, పొట్ట భాగాల్లో వాపు కనిపిస్తే డేంజర్

లివర్ సిర్రోసిస్ కు సంకేతాలంటున్న వైద్య నిపుణులు

ఏమాత్రం అజాగ్రత్తగా ఉండరాదని వెల్లడి

మానవ దేహం అనేక సంక్లిష్ట వ్యవస్థల సమాహారం. ఈ వ్యవస్థలో ఎక్కడ అనారోగ్యం తలెత్తినా, అది ఇతర భాగాలపై ప్రభావం చూపుతుంది. మన శరీర భాగాల్లో అప్పుడప్పుడు వాపు కనిపించడం తెలిసిందే. అయితే, ప్రత్యేకించి మన దేహంలోని 5 భాగాల్లో వాపు కనిపిస్తే జాగ్రత్తగా ఉండాల్సిందేనని వైద్య ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. తొడలు, పిక్కలు, మడమలు, చేతి వేళ్లు, పొట్ట భాగాల్లో వాపు కనిపిస్తే దాన్ని తేలిగ్గా తీసుకోరాదు. ఆ వాపులు కాలేయం తీవ్ర అనారోగ్యం బారిన పడిందనడానికి సంకేతాలుగా భావించాల్సి ఉంటుంది. ఫ్యాటీ లివర్ సమస్యతో బాధపడేవారిలో ఈ వాపులు కనిపిస్తాయి. శరీరంలో అత్యంత కీలక అవయవం కాలేయం. ఇది మానవ దేహంలో 500కి పైగా జీవ క్రియలకు తోడ్పాటు అందిస్తుందంటే నమ్మలేం... కానీ ఇది నిజం. తిన్న ఆహారాన్ని జీర్ణం చేయడం, వ్యాధులతో పోరాటం, రక్తం నుంచి విషపూరిత మలినాలను తొలగించడం వంటి అత్యంత కీలక చర్యలను కాలేయం నిర్వర్తిస్తుంది. అలాంటి కాలేయానికి ఏదైనా హాని జరిగితే దాని ఫలితాలు తీవ్రంగా ఉంటాయి. సరైన ఆహారపు అలవాట్లు లేనివారిలో, చెడు తిండ్లు తినేవారిలో, శరీరానికి తగినంత వ్యాయామం లేనప్పుడు, అధిక బరువుతో బాధపడేవారిలో కాలేయం చుట్టూ కొవ్వు పేరుకుపోతుంది. ఈ పరిస్థితిని ఫ్యాటీ లివర్ గా పరిగణిస్తారు. ఫ్యాటీ లివర్ కారణంగా... కాలేయం పనితీరు మందగించి శరీర జీవక్రియలు అస్తవ్యస్తం అవుతాయి. సిర్రోసిస్ అనేది ఫ్యాటీ లివర్ లో చివరి దశ. ఇది ప్రాణాంతకమైనది. కాలేయం సిరోసిస్ దశకు చేరుకున్నప్పుడు శరీరంలో ఐదు భాగాల్లో వాపు కనిపిస్తుంది. కాలేయం సరిగా పనిచేయనప్పుడు, పరిమాణంలో మరింత పెరిగినప్పుడు నరాలపై ఒత్తిడి పడుతుంది. కాలేయంలో రక్త సరఫరాకు అవాంతరాలు ఏర్పడతాయి. దాంతో కిడ్నీలకు రక్త సరఫరా తగ్గడం, కిడ్నీలు రక్తంలో పేరుకుపోయిన అధికమోతాదులో ఉన్న లవణాలను తొలగించలేకపోవడం జరుగుతుంది. ఈ కారణంగానే తొడలు, పిక్కలు, మడమలు, పొట్ట, చేతి వేళ్లలో వాపు ఏర్పడుతుంది. చాలామంది పొట్ట ఉబ్బినప్పుడు గ్యాస్ సమస్య అనుకుంటారు. సుదీర్ఘకాలం పాటు పొట్ట ఉబ్బుగా ఉంటే లివర్ సిరోసిస్ కోణంలోనూ దీన్ని పరిశీలించాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. లివర్ సిర్రోసిస్ కు సరైన సమయంలో చికిత్స తీసుకోకపోతే అది క్యాన్సర్ గానూ, లివర్ ఫెయిల్యూర్ గానూ పరిణమించి ప్రాణాలు పోయేందుకు దారితీస్తుంది. అందుకే, ఈ ఐదు శరీర అవయవాల్లో వాపు కనిపిస్తే వెంటనే వైద్యుడ్ని సంప్రదించి, తగిన పరీక్షలు చేయించుకోవాలి.

సూపర్ స్టార్లు స్కూల్ కాలేజ్ డ్రాపవుట్లు

పవన్ కల్యాణ్ – ఇంటర్మీడియట్ ఫెయిల్ .. సల్మాన్ ఖాన్ – జూనియర్ కాలేజ్ డ్రాపవుట్ ..అమీర్ ఖాన్ –12 తర్వాత థియేటర్ గ్రూప్ లో చేరాడు ..రణబీర్ –టెంథ్ తర్వాత డ్రాప్ .. అక్షయ్ కుమార్ – జూనియర్ కాలేజ్ డ్రాపవుట్.. ప్రియాంక చోప్రా– కాలేజ్ డ్రాపవుట్ ..ఆలియాభట్ – హైస్కూల్ డ్రాపవుట్.. ఇదే జాబితా లో దీపిక పదుకొనే ..కత్రిన లాంటి తారలు ఉన్నారు. దీపికా పదుకొనే కాలేజీ డ్రాపౌట్.. అక్షయ్ కుమార్ కాలేజీ ని విడిచిపెట్టి చెఫ్ గా మారి మార్షల్ ఆర్ట్స్ నేర్చుకున్నారు. ఆలియా భట్ తన చదువు ను మధ్యలోనే వదిలేసి సినిమాల్లో కెరీర్ ని సంపాదించుకుంది.

తమదైన అద్భుతమైన ఆన్–స్క్రీన్ పెర్ఫార్మెన్స్ తో అసాధారణ ఫాలోవర్స్ ని సంపాదించుకున్నారు ఈ స్టార్లంతా. ఈ తారలు ప్రపంచవ్యాప్తంగా విపరీతమైన ఫ్యాన్ ఫాలోయింగ్ ను ఆస్వాధిస్తున్నారు. వారి విలాసవంతమైన జీవనశైలి కూడా అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. ఒక్కో సినిమా కి కోట్లలో పారితోషికాలు అందుకుంటున్న సెలబ్రిటీల లో చాలామంది కాలేజీ గ్రాడ్యుయేట్లు కూడా కాదనేది ఎందరికి తెలుసు?

కాలేజీ గ్రాడ్యుయేట్లు కాని సెలబ్రిటీల గురించి తెలుసుకునే కొద్దీ ఆసక్తికర విషయాలివి.

1. అమీర్ ఖాన్

బాలీవుడ్ మిస్టర్ పర్ఫెక్షనిస్ట్ నర్సీ మోంజీ కాలేజీ లో 12వ తరగతి పూర్తి చేసి ఆపై చదువు మానేశాడు. అతను ఒక థియేటర్ కంపెనీ లో చేరాడు. పూర్తి సమయం నటించడం ప్రారంభించాడు. ఇంతింతై వటుడింతై అన్న చందంగా బాలీవుడ్ లో అమీర్ ఖాన్ ప్రస్థానం గురించి తెలిసిందే.

2. అలియా భట్

హార్ట్ ఆఫ్ స్టోన్ చిత్రం తో హాలీవుడ్ లో అడుగుపెట్టేస్తున్న ఆలియా భట్ ఇప్పటికే బాలీవుడ్ ని ఏల్తోంది. భారతదేశవ్యాప్తం గా భారీ ఫాలోయింగ్ ఉన్న మేటి నటి ఆలియా. తాను ఎప్పుడూ చిత్ర పరిశ్రమ లో భాగం కావాల ని కోరుకుందిట. జమ్నాబాయి నర్సీ స్కూల్ లో ఆలియా చదువుకుంది. అయితే సినిమాల్లో కెరీర్ కోసం తన చదువును మధ్యలోనే వదిలేసింది. ఆలియా 12వ తరగతి పరీక్షలు అయినా రాయలేదు.

3. సల్మాన్ ఖాన్

బి–టౌన్ భాయిజాన్ కాలేజీ డ్రాపౌట్. అతను గ్వాలియర్ లోని సింధియా స్కూల్ .. ముంబై లోని సెయింట్ స్టానిస్లాస్ హై స్కూల్ లో పాఠశాల విద్యను అభ్యసించాడు. ముంబై లోని సెయింట్ జేవియర్స్ కాలేజీ లో చదువు మానేసిన తర్వాత సల్మాన్ అసిస్టెంట్ డైరెక్టర్ గా పనిచేసాడు. ఆ తర్వాత హీరో గా అంచెలంచెలుగా ఎదిగి స్టార్ హీరో గా భాయిజాన్ గా ప్రేక్షకాభిమానుల గుండెల్లో నిలిచాడు.

4. దీపికా పదుకొనే

దీపిక పదుకొనే క్రీడాకారిణి.. నటి. తన స్వగ్రామం లోని మౌంట్ కార్మెల్ హైస్కూల్ లో చదువుకుంది. ఆ తర్వాత ఇందిరా గాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్శిటీ (ఇగ్నో)లో సోషియాలజీ లో బ్యాచిలర్ ఆఫ్ ఆర్ట్స్ లో చేరింది. అయితే తన మోడలింగ్ కెరీర్ పై దృష్టి పెట్టడానికి దానిని మధ్యలోనే వదిలేసింది.

5. అక్షయ్ కుమార్

ముంబై లోని డాన్ బాస్కో హైస్కూల్ లో చదివిన తర్వాత బాలీవుడ్ ఖిలాడీ అక్షయ్ గురునానక్ ఖాల్సా కాలేజీ లో చేరాడు. అయితే అతడు చెఫ్ గా వృత్తిని కొనసాగించాలని.. మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలని విద్యాభ్యాసం నుంచి తప్పుకున్నాడు.

6. ప్రియాంక చోప్రా

ప్రియాంక క్రిమినల్ సైకాలజిస్ట్ కావాలనుకుంది. పాఠశాల విద్య పూర్తి చేసిన తర్వాత పీసీ ముంబై లోని జై హింద్ కాలేజీకి వెళ్లింది. కానీ ఆమె తన మోడలింగ్ వృత్తిని కొనసాగించడానికి స్టడీస్ ని మధ్యలోనే వదిలివేసింది.

7. రణబీర్ కపూర్

%=ఖ% గా సుపరిచితుడైన రణబీర్ 10వ తరగతి స్కోర్ గురించి ఊహించగలరా? అతడి పర్సంటేజీ 54 శాతం.. అంటే యావరేజ్ స్టూడెంట్ అన్నమాట. అయితే ఆ తర్వాత చదువులు కొనసాగించలేదు. రణబీర్ తన తల్లిదండ్రుల వద్దకు వెళ్లి చదువును కొనసాగించడం ఇష్టం లేదని ఉన్నత పాఠశాల కు వెళ్లనని తెలియజేసాడు. అయితే ఆర్కేకి ఫిల్మ్ మేకింగ్ లో డిప్లొమా ఉంది.

8. కత్రిన కైఫ్

చిన్నతనం లో కత్రినా కైఫ్ చాలా తరచుగా ఒక దేశం నుండి మరొక దేశానికి ప్రయాణించింది. ఎందుకంటే ఆమె తల్లి తన జీవితాన్ని సామాజిక కారణాల కోసం అంకితం చేసింది. తత్ఫలితంగా కత్రినకు పాఠశాల విద్యను కొనసాగించడం కష్టంగా మారింది. ఎక్కువగా ఇంట్లోనే చదువుకుంది. దానికి తోడు ఆమెకు మోడలింగ్ ఆఫర్లు రావడం మొదలయ్యాయి. కాబట్టి త్వరగా పాఠశాల ను విడిచిపెట్టి పద్నాలుగేళ్ల వయసులో మోడల్ గా తన వృత్తిని కొనసాగించాలని నిర్ణయించుకుంది.

ఎత్నిక్ వేర్‌లో నిక్కీ తంబోలి అద్భుతమైన ఫోటోషూట్

నారింజ రంగులో సందీప ధర్ మచ్చలేని లుక్స్

పిక్ టాక్ : అందాల శ్రద్ధ విందుతో దాస్

సిద్దు ఫ్రమ్ సికాకుళం సినిమాతో 15 ఏళ్ల క్రితం ఇండస్ట్రీకి పరిచయం అయిన ముద్దుగుమ్మ శ్రద్ధా దాస్. అందం విషయంలో చాలా మంది స్టార్ హీరోయిన్స్ ఈమె ముందు దిగదుడుపే అనడంలో సందేహం లేదు. అందాల ఆరబోత చేయడంలో ఈమె ముందు మరెవ్వరు నిలువరు. అయినా కూడా కాలం కలిసి రాలేదు.

ఎంతటి అందాల ఆరబోత చేసినా, ఎంతగా కష్టపడ్డా కూడా సినిమాల్లో ఈ అమ్మడికి దక్కుతున్న ఆఫర్లు అరాకొర మాత్రమే. లక్కీగా తన అందం తో, అందాల ఆరబోత ఫోటోలతో ఏకంగా 15 ఏళ్లు ఇండస్ట్రీలో కొనసాగుతూనే వస్తుంది. ఆకట్టుకునే అందంతో పాటు అలరించే ఫిజిక్ ఈ అమ్మడి సొంతం అని మరోసారి నిరూపితం అయ్యింది.

%గాశ్రీంశీ =ముః% – యానిమల్ చూశాక.. రానా నాయుడుపై రానా వ్యూ ఇదీ!

తాజా ఫోటో షూట్ లో అందాల ముద్దుగుమ్మ శ్రద్దా దాస్ ఆకట్టుకుంది. క్లోజప్ లో క్లీవేజ్ షో చేస్తూ వావ్ అనిపించింది. కవ్వించే చూపులతో అదరగొడుతుంది. అందాలను శ్రద్ధగా ఫోటో షూట్ ద్వారా నెటిజన్స్ కు అందించడం ఈ అమ్మడికే సాధ్యం అంటూ మరోసారి ఈ ఫోటోలు నిరూపించాయి అంటూ నెటిజన్స్ మరియు ఈ అమ్మడి అభిమానులు మాట్లాడుకుంటున్నారు.

నెట్టింట తెగ సందడి చేస్తున్న ఈ ఫోటోలు చూసి చాలా మంది ఇంతటి అందగత్తెకు రావాల్సిన ఆఫర్లు రావడం లేదు, దక్కాల్సిన గుర్తింపు దక్కడం లేదు అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నెట్టింట ప్రస్తుతం సందడి చేస్తున్న ఈ ఫోటోలను మీరు ఒక లుక్కేయండి.

ఇప్పటికి కూడా ఐటం సాంగ్స్ తో పాటు సినిమాలో కీలక పాత్రలకు మరియు వెబ్ సిరీస్ లకు ఈ అమ్మడిని సంప్రదిస్తున్న వారు చాలా మంది ఉన్నారు. అయితే కొన్ని ప్రాజెక్ట్ లకు మాత్రమే ఈమె ఓకే చెబుతుంది. ఏ సినిమా పడితే అది చేయను అంటోంది.